


epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

సంపుటి : 19 సంచిక : 100 | 27-06-2026 శనివారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 8 వెల : రూ.1.00



- ప్రపంచ వ్యాప్తంగా డిజిటల్ విప్లవం
- ప్రజల జీవన ప్రమాణాల పెంపు
- డిజిటల్ పురోగతితో ఆర్థిక సాధికారత
- ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వెల్లడి
- నెదర్లాండ్స్ క్వీన్ మాక్సిమాతో భేటీ
- డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌పై చర్చ

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ప్రత్యేక ప్రతినిధి (ఫైనాన్షియల్ హెల్త్), నెదర్లాండ్స్ రాణి అయిన క్వీన్ మాక్సిమా గురువారం న్యూఢిల్లీలో సమావేశమయ్యారు. వీరిద్దరి మధ్య జరిగిన ఈ కీలక భేటీలో, భారతదేశంలో డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ద్వారా ఆర్థిక సేవలు సామాన్యులకు ఏ విధంగా మరింత సులభంగా, సరసమైన ధరల్లో అందుబాటులోకి వచ్చాయనే అంశంపై ప్రధానంగా చర్చలు జరిగాయి. ఈ డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు సామాన్య పౌరుల జీవన ప్రమాణాలను ఏ విధంగా మారుస్తున్నాయో ఇద్దరు నేతలూ సుదీర్ఘంగా సమీక్షించారు. ప్రపంచవ్యాప్తంగా బలమైన గొంతుకగా ఉన్న క్వీన్ మాక్సిమాను కలవడం సంతోషంగా ఉందని తెలిపారు.

## ఆర్థిక సమ్మిళితం,

# డిజిటల్ పురోగతి

వివరాలు 2లో..





## అయోధ్య దొంగతనం కేసులో కీలక మలుపు!

సిట్ దర్యాప్తు అనంతరం ఎఫ్ఐఆర్ నమోదు కావడంతో అయోధ్య రామ మందిర కానుకల చోరీ కేసు మరింత ముదిరింది. రామ మందిర తీర్థ క్షేత్ర ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ ఇప్పుడు రాజీనామా చేశారు. ఆయనతోపాటు అనిల్ మిశ్రా కూడా తప్పుకున్నారు. విరాళాలు, కానుకల దొంగతనం ఆరోపణల నేపథ్యంలో చంపత్ రాయ్, అనిల్ మిశ్రా ఇద్దరిపై రాజీనామా చేయాలని ఒత్తిడి ఉన్నట్లు సమాచారం. అందుకే వారు తప్పుకున్నారు. రామ మందిర విరాళాల దొంగతనం కేసులో సిట్ నివేదిక నేపథ్యంలో, పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్టు చేసిన ఎనిమిది మందిపై కేసు నమోదు చేశారు.

2



### సీఆర్ పాటిల్‌తో సీఎం ఏం

## మాట్లాడారో ప్రజలకు చెప్పాలి

హైదరాబాద్,

భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ ప్రస్తావించిన ప్రాజెక్టులపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. శుక్రవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ, తుంగభద్ర అంశంపై ప్రభుత్వం పూర్తి వివరాలు వెల్లడించాలని అన్నారు. తెలంగాణకు ఆ రెండు ప్రాజెక్టుల నుంచి 15.9 టీఎంసీల నీటి వాటా రావాల్సి ఉండగా, కేవలం 5 టీఎంసీలే చూపిస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు రాష్ట్ర ప్రజలను మోసం చేశాయని విమర్శించారు. కేసీఆర్ తెలంగాణకు రావాల్సిన వాటా కంటే తక్కువకు అంగీకరించారని పేర్కొన్నారు. అలాగే ఎస్ఐఆర్‌పై ఓవైసీ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ, భాజపా ఐడీ కార్డు మాత్రమే కాదు, పాస్‌పోర్ట్ వంటి గుర్తింపు పత్రాల చెల్లుబాటుపై ఆయన చేసిన వ్యాఖ్యలను తప్పుబట్టారు.



### ఏపీ, తెలంగాణలో

## మూడ్రోజుల పాటు భారీ వర్షాలు

2



### తెలంగాణ కొత్త

## సీఎస్‌గా ఐఏఎస్ సంజయ్ జాజు

- ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం
- 1992 బ్యాచ్‌కు చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి
- జూన్ 30తో ముగియనున్న రామకృష్ణారావు పదవీ కాలం

వివరాలు 2లో

## తెలంగాణలో 13 మంది ఐఏఎస్ అధికారుల బదిలీలు




2



2

### ఆపరేషన్

## అమిస్టాడ్..వెనెజువెలాకు భారత్ ఆపన్నహస్తం

### డ్రగ్స్ నిర్మూలనకు పౌరులంతా

# చేతులు కలపాలి

- వ్యసనం నుంచి కాపాడుకోవడం ద్వారానే దేశ భవిష్యత్తు
- మంచి ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలి
- డ్రగ్స్ ఉనికిని కనిపెట్టడం పౌరుల బాధ్యత కూడా..!
- పవిత్ర యజ్ఞంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి
- తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి



వివరాలు 2లో

అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక, అక్రమ రవాణా నిరోధక దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు కీలక సందేశం ఇచ్చారు. సమాజాన్ని పట్టిపీడిస్తున్న మత్తు మహమ్మారిని పూర్తిగా నిర్మూలించడానికి, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి పౌరులంతా చేతులు కలపాలని శుక్రవారం పిలుపునిచ్చారు. యువతను ఈ వ్యసనం నుంచి కాపాడుకోవడం ద్వారానే దేశ భవిష్యత్తును సురక్షితం చేయగలమని స్పష్టం చేశారు.



# తెలంగాణ కొత్త సీఎస్‌గా ఐఏఎస్ సంజయ్ జాజు

### ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం

### 1992 బ్యాచ్‌కు చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి

### జూన్ 30తో ముగియనున్న రామకృష్ణారావు పదవీ కాలం

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర పరిపాలనా యంత్రాంగంలో అత్యున్నత స్థాయిలో ఒక కీలక మార్పు చోటుచేసుకుంది. రాష్ట్ర నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా 1992 బ్యాచ్‌కు చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి సంజయ్ జాజు నియమితులయ్యారు. ప్రస్తుతం సీఎస్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న కె. రామకృష్ణారావు సుదీర్ఘ పదవీ కాలం పొడిగించిన గడువుతో సహా జూన్ 30తో ముగియనుంది. అదే రోజున సంజయ్ జాజు రాష్ట్ర అత్యున్నత బ్యూరోక్రాటిక్ పదవిని స్వీకరించనున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక అభ్యర్ధన మేరకు కేంద్ర కేబినెట్ నియామకాల కమిటీ ఆయన్ను కేంద్ర సర్వీసుల నుండి రిలీవ్ చేసి మాతృ కేడర్‌కు పంపిన మరుసటి రోజే ఈ ఉత్తర్వులు వెలువడ్డాయి.సంజయ్ జాజుకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌తో పాటు కేంద్రంలోనూ అత్యంత సమర్థుడైన అధికారిగా పేరుంది. 1992 బ్యాచ్ తెలంగాణ కేడర్ ఐఏఎస్ అధికారి అయిన ఆయన.. గతంలో ఉమ్మడి ఏపీలో ఐటీ డిపార్ట్‌మెంట్ సెక్రటరీగా పనిచేసినప్పుడు నేటికీ ప్రజలకు అందుబాటులో ఉన్న విప్లవాత్మక డిజిటల్ సేవలైన మీసేవ , మున్సిపల్ పరిధిలో సౌకర్యం ప్రాజెక్టులను డిజైన్ చేసి అమలు చేసిన ఘనత సాధించారు. అంతేకాకుండా, గతంలో ఉమ్మడి హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా, తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్‌గా, విభజన తర్వాత ఢిల్లీలోని తెలంగాణ భవన్ ప్రతినిధిగా పలు హోదాల్లో సేవలందించి క్షేత్రస్థాయి పరిపాలనపై తిరుగులేని పట్టు సాధించారు.సంజయ్ జాజు గత 13 ఏళ్లుగా కేంద్ర సర్వీసుల్లో డెప్యుటేషన్‌పై అత్యంత కీలక బాధ్యతలు నిర్వర్తించారు. కేంద్ర రక్షణ ఉత్పాదక శాఖ , కేంద్ర సమాచార–ప్రసారాల శాఖ సెక్రటరీగా దేశ డిజిటల్, రక్షణ రంగాల విధాన నిర్ణయాల్లో ఆయన కీలక పాత్ర పోషించారు. తెలంగాణకు తిరిగి వచ్చే ముందు ఆయన కేంద్ర ఈశాన్య ప్రాంత అభివృద్ధి శాఖ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. కేంద్రంలో సుదీర్ఘ కాలం పనిచేయడం వల్ల దిల్లీ సర్కిళ్లలో గల ఉన్నతాధికారులు, వివిధ మంత్రిత్వ శాఖలతో ఆయనకు ఉన్న బలమైన నెట్‌వర్క్ రాష్ట్ర ప్రయోజనాలకు ఎంతగానో ఉపయోగపడనుందని సచివాలయ వర్గాలు భావిస్తున్నాయి.ప్రస్తుత సీఎస్ రామకృష్ణారావు పదవీ విరమణ తరుణంలో రేసులో జయేష్ రంజన్, వికాస్ రాజ్ వంటి పలువురు సీనియర్ల పేర్లు వినిపించినప్పటికీ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి మాత్రం సంజయ్ జాజు వైపే మొగ్గు చూపారు. దీనికి ప్రధాన కారణం ఆయనకున్న క్లీన్ ఇమేజ్ , వివాదరహిత ట్రాక్ రికార్డ్. రాష్ట్రంలో గుణాత్మక మార్పులు, పాలనా సంస్కరణలు తేవాలని భావిస్తున్న రేవంత్ రెడ్డికి.. ఐటీ, డిజిటల్ పరిపాలనలో ఎక్స్‌పర్ట్ అయిన జాజు అయితేనే కరెక్ట్ అని భావించారు. అంతేకాకుండా, కేంద్ర నిధుల సాధనలోను, కేంద్ర–రాష్ట్రాల మధ్య పెండింగ్ జలవివాదాలు, విభజన సమస్యల పరిష్కారంలో జాజుకు దిల్లీలో ఉన్న సీనియారిటీ మరియు పట్టు రాష్ట్ర ప్రభుత్వానికి శ్రీరామరక్షగా మారుతుందని సీఎం గట్టిగా విశ్వసించారు. దాదాపు 13 ఏళ్ల తర్వాత మాతృ రాష్ట్రానికి తిరిగి వస్తున్న సంజయ్ జాజుకు సీఎస్‌గా బాధ్యతలు స్వీకరించగానే పలు సవాళ్లు ఎదురుకానున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న గ్యారెంటీల అమలు, రాష్ట్ర ఆర్థిక వనరుల సమీకరణ, పారిశ్రామిక అభివృద్ధి, నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి పరిపాలనా యంత్రాంగాన్ని పరుగులు పెట్టించాల్సి ఉంటుంది. ఒకవైపు ఐటీ విజనరీగా, మరోవైపు కఠినమైన టాస్క్ మాస్టర్‌గా పేరు తెచ్చుకున్న సంజయ్ జాజు.. రాబోయే రోజుల్లో తెలంగాణ బ్యూరోక్రసీని ఏ విధంగా లీడ్ చేస్తారనేది సచివాలయ ఉద్యోగ వర్గాల్లో ఆసక్తి రేకెత్తిస్తోంది.

# అయోధ్య దొంగతనం కేసులో కీలక మలుపు!

### ట్రస్ట్ ప్రధాన కార్యదర్శులు రాజీనామా !

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

సిట్ దర్యాప్తు అనంతరం ఎఫ్ఐఆర్ నమోదు కావడంతో అయోధ్య రామ మందిర కానుకల చోరీ కేసు మరింత ముదిరింది. రామ మందిర తీర్థ క్షేత్ర ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ ఇప్పుడు రాజీనామా చేశారు. ఆయనతోపాటు అనిల్ మిశ్రా కూడా తప్పుకున్నారు. విరాళాలు, కానుకల దొంగతనం ఆరోపణల నేపథ్యంలో చంపత్ రాయ్, అనిల్ మిశ్రా ఇద్దరిపై రాజీనామా చేయాలని ఒత్తిడి ఉన్నట్లు సమాచారం. అందుకే వారు తప్పుకున్నారు. రామ మందిర విరాళాల దొంగతనం కేసులో సిట్ నివేదిక నేపథ్యంలో, పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్టు చేసిన ఎనిమిది మందిపై కేసు నమోదు చేశారు. నిందితులు ఎనిమిది మంది మధ్యాహ్నం 2:00 గంటల తర్వాత కోర్టులో హాజరుపరుస్తారు. మొహర్రం కారణంగా ఈరోజు కోర్టులకు సెలవు. అందువల్ల, నిందితులను మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరుస్తారు. డ్యూటీ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ అనగా, సాధారణ కోర్టు పనివేళల వెలుపల, సెలవు దినాల్లో లేదా వారాంతాల్లో, అరెస్టు, రిమాండ్ లేదా బెయిల్‌కు సంబంధించిన అత్యవసర న్యాయపరమైన విషయాలను విచారించడానికి నియమించిన న్యాయమూర్తి.రామ మందిర కానుకల దొంగతనం కేసులో ఎఫ్ఐఆర్ నమోదు అయిన అనంతరం, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఒక కీలక ప్రకటన విడుదల చేశారు. ఆరోపణల నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే ఒక ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించిందని ఆయన తెలిపారు. సిట్ వేగంగా దర్యాప్తు జరిపి తన నివేదికను సమర్పించగా, వెంటనే కేసులు నమోదు చేశారు. ప్రజా విశ్వాసాన్ని దెబ్బతీసే వారిని వదిలిపెట్టబోమని ఆయన అన్నారు. అయోధ్య హిందూ విశ్వాసానికి ప్రతీక. విశ్వాసాన్ని దెబ్బతీయడం ఆమోదయోగ్యం కాదు అని అన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య రామ మందిరంలో కానుకల దొంగతనం జరిగింది. ఇది బహిర్గతమైన వెంటనే ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసింది. ఆ సిట్ నివేదిక ఆధారంగా జూన్ 25న ఎఫ్ఐఆర్ నమోదైంది. ఇందులో పలువురు గుర్తుతెలియని వ్యక్తులతోపాటు, ఎనిమిది మందిని నిందితులుగా చేర్చారు. ట్రస్ట్ సభ్యుడు కృష్ణమోహన్ ఇచ్చిన లిఖితపూర్వక ఫిర్యాదు ఆధారంగా, శ్రీ రామ్ జన్మభూమి పోలీస్ స్టేషన్‌లో నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లో అవినాష్ శుక్లా, అనుకల్ప్ మిశ్రా, లవ్‌కుష్ మిశ్రా, మనీష్ కుమార్ యాదవ్, కరుణేష్ పాండే, రామశంకర్ మిశ్రా, సుభాష్ శ్రీవాస్తవ, శ్రీరామ్ శంకర్ యాదవ్ అలియాస్ తిను పేర్లు చేర్చారు. గుర్తించని ఇతర వ్యక్తులను కూడా నిందితులుగా పేర్కొన్నారు. నిందితులపై భారత శిక్షాస్మృతిలోని వివిధ సెక్షన్లు, అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 13(1)(ఎ) కింద అభియోగాలు మోపారు.ఎఫ్ఐఆర్ నమోదైన వారందరూ ఆలయంలోని విరాళాలు, నగదు నిర్వహణతో ఏదో ఒక విధంగా ఆలయం ట్రస్ట్‌తో సంబంధం కలిగి ఉన్నారని చెబుతున్నారు. ట్రస్టు ప్రధాన కార్యదర్శి అయిన చంపత్ రాయ్‌కు తిన్ను యాదవ్ సహచరుడని చెబుతున్నారు. విరాళాల పెట్టె తాళాలు అతని వద్దే ఉన్నాయని విచారణలో వెల్లడైంది. అనుకల్ప్ మిశ్రా విరాళాలను లెక్కించేవాడు . లవ్‌కుష్ మిశ్రా, అనుకల్ప్ మిశ్రాకు బంధువని చెబుతున్నారు. మనీష్ యాదవ్, తిన్ను యాదవ్ మేనల్లుడు. సుభాష్ శ్రీవాస్తవ నగదు లెక్కించేవాడు. విరాళాల లెక్కింపు ప్రక్రియలో అవినాష్ శుక్లా కూడా పాలుపంచుకున్నాడు. కరుణేష్ పాండే, రామశంకర్ మిశ్రా కూడా నగదు లెక్కింపు ప్రక్రియలో పాల్గొన్నారు. ఎఫ్ఐఆర్‌లో నిందితులుగా పేర్కొన్న వ్యక్తులు చాలావరకు కానుకల లెక్కింపు, నగదు నిర్వహణ ప్రక్రియలో పాలుపంచుకున్న ఉద్యోగులేనని అర్థమవుతోంది. ఇది, వీరు వ్యవస్థలోని కింది స్థాయి వ్యక్తులు మాత్రమేనా, లేక ఈ వ్యవస్థ మొత్తం ఉన్నతాధికారుల ఆదేశాలు, రక్షణలో పనిచేస్తోందా అనే ప్రశ్నలను లేవనెత్తుతోంది.

# అపరేషన్ అమిస్టాడ్..వెనెజువెలాకు భారత్ ఆపన్నహస్తం

### రెండు విమానాల్లో సహాయ సామగ్రి

**న్యూఢిల్లీ,**

భూకంపాలతో అతలాకుతలమైన వెనుజువెలాకు భారత్? ఆపన్నహస్తం అందించింది. ఆపరేషన్? అమిస్టాడ్? పేరుతో ఆ దేశానికి భారీ సహాయక కార్యక్రమాన్ని చేపట్టింది. రెండు వాయుసేన విమానాల్లో సహాయక సామాగ్రి, వైద్యబృందాన్ని పంపింది. ?కు వెనుజువెలాకు సహాయం అందించాలనే లక్ష్యంతో చేపట్టిన ఈ మిషన్?కు 'ఆపరేషన్? అమిస్టాడ్?' అని నామకరణం చేసినట్లు విదేశాంగ మంత్రి జైశంకర్? ఎక్స్? వేదికగా పేర్కొన్నారు.వెనుజువెలాకు అత్యవసర సాయాన్ని అందించేందుకు, భారత వైమానిక దళానికి చెందిన రెండు జ–17 విమానాలు ఈ రోజు ఆ దేశానికి బయలుదేరాయి. ఈ సహాయక సామగ్రిలో భారత సైన్యానికి చెందిన ఫీల్డ్ హాస్పిటల్ యూనిట్, 35 టన్నులకు పైగా సహాయక సామాగ్రి, మందులు, వైద్య పరికరాలు ఉన్నాయి. ఈ క్లిష్ట సమయంలో వెనిజులా ప్రభుత్వానికి, ప్రజలకు అండగా నిలవడానికి భారతదేశం కట్టుబడి ఉంది" అని జైశంకర్? ఎక్స్? పోస్టులో పేర్కొన్నారు.

# ఆర్థిక సమ్మిళితం, డిజిటల్ పురోగతి

### ప్రపంచ వ్యాప్తంగా డిజిటల్ విప్లవం

### ప్రజల జీవన ప్రమాణాల పెంపు

### డిజిటల్ పురోగతితో ఆర్థిక సాధికారత

### ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వెల్లడి

### నెదర్లాండ్స్ క్వీన్ మాక్సిమాతో భేటీ

### డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌పై చర్చ

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**



ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ప్రత్యేక ప్రతినిధి (ఫైనాన్షియల్ హెల్త్), నెదర్లాండ్స్ రాణి అయిన క్వీన్ మాక్సిమా గురువారం న్యూఢిల్లీలో సమావేశమయ్యారు. వీరిద్దరి మధ్య జరిగిన ఈ కీలక భేటీలో, భారతదేశంలో డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ద్వారా ఆర్థిక సేవలు సామాన్యులకు ఏ విధంగా మరింత సులభంగా, సరసమైన ధరల్లో అందుబాటులోకి వచ్చాయనే అంశంపై ప్రధానంగా చర్చలు జరిగాయి. ఈ డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు సామాన్య పౌరుల జీవన ప్రమాణాలను ఏ విధంగా మారుస్తున్నాయో ఇద్దరు నేతలూ సుదీర్ఘంగా సమీక్షించారు. ధాని మోదీ తన (ట్విట్టర్) ఖాతా ద్వారా ఈ సమావేశం గురించి వివరిస్తూ, ఆర్థిక సమ్మిళితంలో ప్రపంచవ్యాప్తంగా బలమైన గొంతుకగా ఉన్న క్వీన్ మాక్సిమాను కలవడం సంతోషంగా ఉందని తెలిపారు. భారతదేశంలో ఆధార్, యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ , ప్రధాన మంత్రి జన్–ధన్ యోజన వంటి డిజిటల్ పబ్లిక్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా నడిచే డిజిటల్ విప్లవం.. ప్రజల జీవన ప్రమాణాల్ని ఏ విధంగా పెంచుతోందో వారు చర్చించారు. ఈ డిజిటల్ విధానాలు లక్షల మంది ప్రజలకు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారికి, ఆర్థిక సాధికారత కల్పిస్తున్నాయని ఆయన ఈ సందర్భంగా వివరించారు. భారతదేశం సాధించిన ఈ సాంకేతిక, ఆర్థిక సమ్మిళిత అనుభవాలను ప్రపంచంలోని ఇతర భాగస్వామ్య దేశాలతో పంచుకోవడానికి భారత్ ఎప్పుడూ కట్టుబడి ఉంటుందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. అభివృద్ధి చెందుతున్న, పేద దేశాలకు భారతదేశ మోడల్ ఒక ఖర్చు–తక్కువ, సులభతరమైన మార్గదర్శకంగా నిలుస్తుందని భారత ప్రభుత్వం పదేపదే తెలియజేస్తోంది. ఐక్యరాజ్యసమితి ఫైనాన్షియల్ హెల్త్ అడ్వకేట్‌గా తన మూడు రోజుల భారత పర్యటనలో భాగంగా క్వీన్ మాక్సిమా.. ముంబై, న్యూఢిల్లీలను సందర్శించారు. మంగళవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ, భారతదేశం ఆర్థిక సమ్మిళితం, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో అద్భుతమైన ప్రగతిని సాధించిందని ప్రశంసించారు. ఒకప్పుడు కేవలం బ్యాంకింగ్ సేవలు అందించడం పైనే దృష్టి ఉండగా, ఇప్పుడు ఈ సాంకేతికతను ఉపయోగించి ప్రజల వాస్తవ ఆర్థిక ఆరోగ్యాన్ని ఎలా మెరుగుపరచాలన్నది ప్రధాన అంశంగా మారిందని ఆమె అన్నారు. ముంబై పర్యటనలో క్వీన్ మాక్సిమా కొందరు సాధారణ ప్రజలు, నర్సులు, యువతతో ముఖాముఖి చర్చలు జరిపారు. వారు తమ ఆర్థిక నిర్వహణ, బడ్జెటింగ్, పొదుపు కోసం డిజిటల్ యాప్‌లను ఎలా ఉపయోగిస్తున్నారో స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అట్టడుగు వర్గాల ప్రజలకు బ్యాంకింగ్ సేవలను ఉచితంగా అందించే 'జన్ ధన్' పథకం లబ్ధిదారులతో కూడా ఆమె ముచ్చటించి వారి సాధక బాధకాలను విన్నారు. డిజిటల్ చెల్లింపులు, సబ్సిడీల నేరు బదిలీ వంటి కార్యక్రమాలతో భారతదేశం ప్రపంచ దేశాల దృష్టిని ఆకర్షిస్తోంది. భవిష్యత్తులో అందరికీ సురక్షితమైన, అనుకూలమైన ఆర్థిక వ్యవస్థను సృష్టించడంలో క్వీన్ మాక్సిమా, ప్రధాని మోదీ మధ్య జరిగిన ఈ చర్చలు అత్యంత ప్రాధాన్యాన్ని సంతరించుకున్నాయి.

# డ్రగ్స్ నిర్మూలనకు పౌరులంతా చేతులు కలపాలి

### వ్యసనం నుంచి కాపాడుకోవడం ద్వారానే దేశ భవిష్యత్తు

### మంచి ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలి

### డ్రగ్స్ ఉనికిని కనిపెట్టడం పౌరుల బాధ్యత కూడా..!

### పవిత్ర యజ్ఞంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

### తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక, అక్రమ రవాణా నిరోధక దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు కీలక సందేశం ఇచ్చారు. సమాజాన్ని పట్టిపీడిస్తున్న మత్తు మహమ్మారిని పూర్తిగా నిర్మూలించడానికి, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి పౌరులంతా చేతులు కలపాలని శుక్రవారం పిలుపునిచ్చారు. యువతను ఈ వ్యసనం నుంచి కాపాడుకోవడం ద్వారానే దేశ భవిష్యత్తును సురక్షితం చేయగలమని స్పష్టం చేశారు.

### ఆరోగ్యకరమైన జీవనశైలి అవసరమంటూ..!

ఈ సందర్భంగా గవర్నర్ శివప్రతాప్ శుక్లా మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల వ్యసనం అనేది కేవలం ఒక వ్యక్తికి మాత్రమే పరిమితం కాదని, అది ఒక కుటుంబంతో పాటు యావత్ సమాజాన్ని తీవ్రంగా దెబ్బతీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా దేశ సంపద అయిన యువత ఈ మాయలో పడి తమ విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. యువతంతా చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ, మంచి ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని కోరారు. 'డ్రగ్స్ రహిత తెలంగాణ –– డ్రగ్స్ రహిత భారతదేశం' అనే గొప్ప లక్ష్యాన్ని సాధించేందుకు ప్రతి ఒక్క పౌరుడు నడుం బిగించాలని గవర్నర్ పిలుపునిచ్చారు.




### డ్రగ్స్ ఉనికిని కనిపెట్టడం పౌరుల బాధ్యత కూడా..!

మత్తు పదార్థాల వినియోగం కేవలం వ్యక్తిగత వినాశనానికే కాకుండా, సమాజంలో అనేక నేరాలకు, తీవ్రమైన శాంతి భద్రతల సమస్యలకు దారి తీస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నొక్కిచెప్పారు. డ్రగ్స్ ఉనికిని కనిపెట్టడంలో, వాటి అక్రమ రవాణాను అడ్డుకోవడంలో కేవలం పోలీసులు, ప్రభుత్వాలే కాకుండా పౌరుల అప్రమత్తత, సామాజిక బాధ్యత ఎంతో కీలకమని ఆయన అభిప్రాయపడ్డారు. యువతలో నిరాశ, నిస్పృహలను దూరం చేసి.. వారిలో సానుకూల ఆలోచనలను పెంపొందించేందుకు సమాజం కృషి చేయాలన్నారు. తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చే పవిత్ర యజ్ఞంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సీఎం కోరారు.

### వికారాబాద్‌లో 2కే రన్.. అవగాహన సదస్సులు

ఈ అంతర్జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ వ్యాప్తంగా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక '2కే రన్'ను తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అధికారికంగా జెండా ఊపి ప్రారంభించారు. మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా యువత, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు పెద్ద ఎత్తున ఈ పరుగులో పాల్గొని నినాదాలు చేశారు.

# ఏపీ, తెలంగాణలో మూడ్రోజుల పాటు భారీ వర్షాలు

### వాతావరణశాఖ భారీ రెయిన్ అలర్ట్ జారీ

### అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ

**హైదరాబాద్,**

నైరుతి రుతుపవనాలు ఏపీలో విస్తరిస్తున్నాయి. దీని ప్రభావంతో రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. పలు జిల్లాల్లో భారీ వానలు పడగా.. అమరావతి వాతావరణ కేంద్రం భారీ వర్షసూచన జారీ చేసింది. జూన్ 26వ తేదీన అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పోలవరం, పశ్చిమగోదావరి, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. ఇక మిగతా జిల్లాల్లో కూడా పిడుగులతో కూడిన వానలు కురిసే అవకాశముందని, పొలాల్లో ఉండే కూలీలు, రైతులు, పశువుల కాపరులు జాగ్రత్తగా ఉండాలని సూచించింది. వర్షాలు పడే సమయంలో సురక్షిత ప్రాంతాల్లో తలదాచుకోవాలని పేర్కొంది.ఈదురుగాలులు గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో వీచే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది. నేడు ఉత్తరాంధ్ర, కోస్తాంధ్ర జిల్లాల్లో మోస్తరు వర్షాలు పడతాయని తెలిపింది. గడిచిన 24 గంటల్లో పార్వతీపురం మన్యం జిల్లా గరుగుబిల్లిలో 5.2 సెంటీమీటర్ల అత్యధిక వర్షపాతం నమోదవ్వగా.. కృష్ణా జిల్లా గుడివాడలో 3.5 సె.మీ, పార్వతీపురం మన్యం జిల్లా పార్వతీపురంలో 3.5 సె.మీ, పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురంలో 3.3 సె.మీ, ఏలూరు జిల్లా భీమడోలులో 3 సె.మీల వర్షపాతం నమోదైనట్లు వెల్లడించింది. ఇక ఏలూరు జిల్లా కైకలూరులో 2.9 సెంటీమీటర్లు, విజయనగరంలో 2.7 సె.మీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా అమలాపురంలో 2.6 సె.మీ, ఎన్టీఆర్ జిల్లా పాలేరు బ్రిడ్జి 2.4 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఇక రాయలసీమలో రాబోయే మూడ్రోజుల పాటు భారీ వర్షాలు కురవనున్నట్లు వాతావరణశాఖ వెల్లడించింది. ఈదురుగాలులు 40–50 కిలోమీటర్ల వేగంతో వీస్తాయిని తెలిపింది. ఇక కొన్ని ప్రాంతాల్లో వర్షాలు కురవనుండగా.. మరికొన్ని ప్రాంతాల్లో ఎండ తీవ్రత కొనసాగనుంది. ఏపీపై కూడా ఎల్‌నివో ప్రభావం ఉంటుందని, పంటల సాగు విషయంలో ప్రత్యామ్నాయలను ఎంచుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. అటు తెలంగాణలో రాబోయే మూడ్రోజుల పాటు భారీ వర్షాలకు ఛాన్స్ ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం స్పష్టం చేసింది. జూన్ 26,278వ తేదీల్లో మంచిర్యాల, జగిత్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో భారీ వర్షాలు పడతాయని అంచనా వేసింది. ఇక జూన్ 27,28వ తేదీల్లో ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, గద్వాల జిల్లాల్లో భారీ వానలు కురుస్తాయని తటిపింది. ఇక జూన్ 28,29వ తేదీల విషయానికొస్తే.. ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశముందని హెచ్చరించింది. పలు జిల్లాలకు పిడుగుపాటు హెచ్చరిక జారీ చేసింది.

# తెలంగాణలో 13 మంది ఐఏఎస్ అధికారుల బదిలీలు

**హైదరాబాద్,**

తెలంగాణ రాష్ట్ర పాలనా విభాగంలో ప్రభుత్వం పెద్ద ఎత్తున మార్పులు చేర్పులు చేపట్టింది. పరిపాలనను మరింత వేగవంతం చేసే దిశగా కీలక నిర్ణయం తీసుకుంటూ ఒకేసారి 13 మంది ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ తాజా బదిలీలలో భాగంగా ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అధికారి ఎన్. శ్రీధర్‌ను నియమించారు. అలాగే ఇప్పటివరకు సీఎంఓలో సేవలందించిన అజిత్‌రెడ్డిని అక్కడి నుంచి బదిలీ చేసి, ఇన్వెస్ట్ తెలంగాణ సీఈఓగా కొత్త బాధ్యతలను అప్పగించారు. జీఏడీ ప్రధాన కార్యదర్శిగా అహ్మద్ నదీమ్ నియమితులయ్యారు.ఈ క్రమంలోనే పలువురు సీనియర్ అధికారులకు అదనపు బాధ్యతలను కూడా కేటాయించింది. విపత్తు నిర్వహణ శాఖ ముఖ్య కార్యదర్శిగా రాహుల్ బొజ్జా నియమితులు కాగా.. ఆయనకు బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శిగా అదనపు బాధ్యతలను అప్పగించారు. అటవీశాఖ ముఖ్య కార్యదర్శిగా శైలజా రామయ్యర్‌ను నియమించగా.. దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శిగా అదనపు బాధ్యతలు అప్పగించారు. చేనేత, హస్తకళల ప్రత్యేక కార్యదర్శిగా ఉన్న సవ్యసాచి ఘోష్‌కు ఆ శాఖలోనే మరికొన్ని అదనపు బాధ్యతలను కేటాయించగా.. అదే శాఖకు జాయింట్ సెక్రటరీగా కాత్యాయనీ దేవిని నియమించారు. గనులశాఖ ముఖ్య కార్యదర్శిగా రఘునందన్‌రావుకు అదనపు బాధ్యతలు అప్పగించారు. అలాగే.. హెచ్ఎండీఏ (ఎవీణూ) జాయింట్ కమిషనర్‌గా కె. చంద్రకళను, తెలంగాణ రెడ్‌కో చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ముషారఫ్ అలీని నియమించారు. ఆర్అండ్‌బీ (=ఉదీ) స్పెషల్ సెక్రటరీగా గంగాధర్‌కు బాధ్యతలు అప్పగించారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (+ఔవీజ) కొత్త కమిషనర్‌గా టి.వెంకన్నను నియమించారు. రాష్ట్ర పర్యాటక రంగ అభివృద్ధికి అత్యంత కీలకమైన టూరిజం డైరెక్టర్‌గా కె.విద్యాసాగర్‌ను నియమించారు.

# మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

## డబ్ల్యూజేఐ జిల్లా అడ్‌హాక్ కమిటీ కన్వీనర్‌గా కే. రవీందర్

### నియామక పత్రం అందజేసిన రాష్ట్ర అధ్యక్షుడు రాణా ప్రతాప్ రాజు భాయ్



మహబూబ్‌నగర్, జూన్ 26. అక్షర కలం :

వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ) మహబూబ్‌నగర్ జిల్లా అడ్‌హాక్ కమిటీ కన్వీనర్‌గా సీనియర్ జర్నలిస్టు కే. రవీందర్ నియమితులయ్యారు. రాష్ట్ర అధ్యక్షుడు రాణా ప్రతాప్ రాజు భాయ్ ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్‌కు చెందిన పలువురు నాయకులు మూకుమ్మడిగా రాజీనామా చేసి డబ్ల్యూజేఐలో చేరిన నేపథ్యంలో జిల్లా అడ్‌హాక్ కమిటీని రాష్ట్ర నాయకత్వం ప్రకటించింది. కో–కన్వీనర్లుగా కృష్ణ మనోహర్ గౌడ్, అనిల్ కుమార్ ఆరగిద్ద, రవికుమార్, జంగం దిలీప్ కుమార్, సంయుక్త కన్వీనర్లుగా రాము, మిట్టమీదే బాలరాజు, కొమ్ము దామోదర్, మేకల గోపాల్, సంఘటన కన్వీనర్‌గా కాడం రాఘవేందర్, ముఖ్య సలహాదారుగా మహమ్మద్ రఫీ, జిల్లా కార్యవర్గ సభ్యులుగా కృష్ణ, కే. వెంకటేష్, కిషన్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు రాణా ప్రతాప్ రాజు భాయ్ మాట్లాడుతూ, మహబూబ్‌నగర్ జిల్లాలో డబ్ల్యూజేఐని మరింత బలోపేతం చేసి, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి సంఘం సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డబ్ల్యూజేఐ రాష్ట్ర కార్యదర్శి ఎన్.ఎస్. రావు, హైదరాబాద్ నగర శాఖ అధ్యక్షుడు బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.

## పిఎస్-213 లో సార్ ఎన్యూమరేషన్ ఫారంల డిస్ట్రిబ్యూషన్ లో పాల్గొన్న 7 వ వార్డ్ కౌన్సిలర్ టిఎన్ఆర్ జగదీశ్ బిఎల్ఓ- పద్మమ్మ, బిఎల్ఎ గోపాల్, నాగరాజు



గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి

ఈ సందర్భంగా 7వ వార్డ్ కౌన్సిలర్ టిఎన్ఆర్ జగదీశ్ మాట్లాడుతు ఓటరు జాబితా పారదర్శకంగా, తప్పులు లేకుండా ఉండేందుకు ఎన్నికల సంఘం చేపట్టిన ఈ ప్రత్యేక కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అర్హులైన ప్రతి పౌరుడు ఓటరుగా నమోదు కావాలని, ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు అవసరమైన వారు సంబంధిత వివరాలను సక్రమంగా అందించాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి ఒక్కరూ తమ వివరాలను ధృవీకరించి సమగ్ర సర్వేను విజయవంతం చేయాలని ఆయన తెలిపారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం బీఎల్ఓలకు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈకార్యక్రమంలో జయకృష్ణ, దౌలన్న, మనోజ్ కుమార్, నరసింహులు, కబడ్డి కృష్ణ, లచ్చి, సుభాన్, రొల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి

### ---డిఎంహెచ్ఓ డాక్టర్ సుమన్ కళ్యాణ్




అక్షర కలం, చౌటుప్పల్

అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమంలో డాక్టర్ ఎం. సుమన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా యువతలో మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తుల ఆరోగ్యాన్నే కాకుండా కుటుంబ వ్యవస్థను, సమాజాన్ని, దేశ భవిష్యత్తును కూడా తీవ్రంగా దెబ్బతీస్తుందని అన్నారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండి విద్య, క్రీడలు, నైతిక విలువలు, సేవా కార్యక్రమాల వైపు దృష్టి సారించాలని సూచించారు. యువత తమ లక్ష్యాలను సాధించేందుకు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని కోరారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రభుత్వం, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, వైద్యులు, స్వచ్ఛంద సంస్థలు, సమాజంలోని ప్రతి ఒక్కరూ సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. చివరగా మత్తుకు కాదు... జీవితానికి అవును అనే నినాదంతో ప్రతి ఒక్కరూ మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేసి, మత్తు రహిత సమాజ నిర్మాణానికి తమ వంతు సహకారం అందించాలని కోరారు.

## పెళ్లి ఇల్లు గుల్ల చేసిన దొంగలు..

అక్షర కలం : చిట్యాల



కూతురు పెళ్లికి కుటుంబ సభ్యులంతా ఫంక్షన్ హాల్‌కు వెళ్లిన సమయంలో గుర్తుతెలియని వ్యక్తి ఇంటి తాళాలు పగలగొట్టి భారీ చోరీకి పాల్పడిన సంఘటన నల్గొండ జిల్లా చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో జరిగింది. ?బాధితుల కథనం ప్రకారం పెద్దకాపర్తి గ్రామానికి చెందిన శిరస్సు ముత్యాలు తన కూతురు వివాహం కోసం ఈ నెల 25న గురువారం ఉదయమే కుటుంబంతో కలిసి రామన్నపేటలోని ఫంక్షన్ హాల్‌కు వెళ్లారు. వివాహం ముగిసిన అనంతరం సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చేసరికి తాళాలు పగలగొట్టి ఉన్నాయి. లోపలికి వెళ్లి చూడగా బీరువాలోని రూ. 5 లక్షల నగదు, రెండు తులాల బంగారం మాయమైనట్లు గుర్తించి బాధితులు లబోదిబోమన్నారు.? పెళ్లి అనంతరం వధూవరుల ఊరేగింపు కోసం హైదరాబాద్ నుంచి ఒక ఈవెంట్ గ్రూప్‌ను పిలిపించారు. చోరీ జరిగిన సమయంలో ఇంటి పరిసరాల్లో ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించగా.. ఓ వ్యక్తి అనుమానాస్పదంగా తిరుగుతూ కనిపించాడు. ఆ విజువల్స్ ఆధారంగా చెక్ చేయగా, సదరు ఈవెంట్ గ్రూప్‌నకు చెందిన ఒక వ్యక్తి పెళ్లి తర్వాత కనిపించకుండా పోయినట్లు తెలిసింది. సీసీ కెమెరాలో ఉన్నది అతనేనని గుర్తించిన కుటుంబ సభ్యులు, అతడే దొంగతనానికి పాల్పడి ఉంటాడని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ జరుపుతున్నారు.

## అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా ఆర్ వి యం మెడికల్ కాలేజీలో అవగాహన సదస్సు

అక్షర కలం సిద్దిపేట జూన్ 26:

అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని సిద్దిపేట పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ములుగు మండలం ఆర్.వి.ఎం మెడికల్ కాలేజీలో విద్యార్థులకు, యువతకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిద్దిపేట కమిషనరేట్ అదనపు డీసీపీ (అడ్మిన్) కుశాల్కర్ మాట్లాడారు. మాదకద్రవ్యాల మహమ్మారి వల్ల కేవలం ఒక వ్యక్తి మాత్రమే కాకుండా, వారి కుటుంబం, మొత్తం సమాజం తీవ్రంగా నష్టపోతాయని అదనపు డీసీపీ కుశాల్కర్ ఆవేదన వ్యక్తం చేశారు. సిద్దిపేట జిల్లాలో ఎలాంటి మత్తు పదార్థాల





విక్రయాలను, వినియోగాన్ని సహించేది లేదనీ , డ్రగ్స్ సరఫరా లేదా వాడకంపై సమాచారం అందితే పోలీస్ శాఖకు అందించని, వెంటనే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై నిరంతరం నిఘా ఉంచాలని, యువతను మత్తు పదార్థాలకు దూరంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను ఎవరైనా వినియోగిస్తున్నట్లు తెలిసిన వెంటనే బాధ్యతగా పోలీసులకు సమాచారం అందించాలని పిలుపునిచ్చారు. ఈ అవగాహన సదస్సులో అదనపు డీసీపీ (ఎఆర్) సుభాష్ చంద్రబోస్, గజ్వేల్ రూరల్ సి.ఐ. రవి రాజు, గజ్వేల్ పట్టణ ఇన్స్పెక్టర్ రవి కుమార్, తోగుట సి.ఐ. లతీఫ్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, జగదేవ్‌పూర్ ఎస్.ఐ. కృష్ణారెడ్డి, ములుగు ఎస్.ఐ. రఘుపతి, ఆర్ వి యం మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్, డీన్, కళాశాల యాజమాన్య ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ..

### వైద్యానికి ప్రథమ ప్రాధాన్యమిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం..

### రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్..

జగిత్యాల జూన్ 26 (అక్షర కలం)

ప్రజలు ఆశీర్వదించి ఎన్నుకున్న ప్రజా ప్రభుత్వంలో ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. శుక్రవారం జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి అడ్లూరి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో పేదలకు అందుబాటులో వైద్యాన్ని తీసుకురావడానికి అనేక చర్యలు చేపట్టామని మంత్రి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారితో పాటు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర



రాజనర్సింహ చొరవతో జగిత్యాల జిల్లాలో సర్కారు వైద్యాన్ని అన్ని వర్గాల ప్రజలకు అందించడానికి చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా జగిత్యాల జిల్లా కేంద్రంలో మెడికల్ కాలేజ్ నిర్మాణంతో పాటు 450 పడకల ఆసుపత్రి నిర్మాణం చేస్తున్నామని మంత్రి తెలిపారు. జగిత్యాలలో నర్సింగ్ కళాశాల ఏర్పాటు చేస్తూ జగిత్యాల జిల్లా కేంద్రాన్ని మెడికల్ హబ్ గా మార్చడానికి చర్యలు తీసుకుంటున్నామని మంత్రి వివరించారు. బీర్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్లతో పాటు సిబ్బంది ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు అడగకుండా నే ప్రమాద బీమా కల్పించిందని రాష్ట్రంలోని ఏఎన్ఎంలు ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి లక్ష్మణ్ కుమార్ తెలిపారు.

మారు మూల మండలమైన బీర్ పూర్ అభివృద్ధికి తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తానని మంత్రి తెలిపారు అంతకు ముందు బీర్ పూర్ లోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ మారుమూల మండలాల అభివృద్ధి కోరకు ప్రత్యేక నిధులు సాధించి మారుమూల మండలాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. జగిత్యాల జిల్లా కేంద్రాన్ని వైద్య సేవలకు నిలయంగా మార్చడానికి చేస్తున్న కృషికి మంత్రి అడ్లూరి తో పాటు ప్రభుత్వం నుండి సంపూర్ణ సహకారం లభిస్తుందని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తెలిపారు. ప్రస్తుతం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు వైద్య సేవలు అందిస్తామని రానున్న రోజుల్లో 24 గంటల పాటు వైద్య సేవలు అందించడానికి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే వివరించారు. జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ మాట్లాడుతూ ఏడాదిలోని బీర్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనులు పూర్తి చేశామని అన్నారు. పూర్తిస్థాయిలో వైద్య సేవలను బీర్పూర్ లో అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ హరీష్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ శారద, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్ తదితరులు పాల్గొన్నారు

## అడవి బిడ్డల ఆశాదీపం..ఆదివాసీ వికాసరత్న.బి.రాహుల్,

అక్షర కలం / భద్రాచలం

గిరిజనప్రాంతమంటేకేవలంసమస్యలచిరునామాకాదు. సరైననాయత్వంఉంటే'ప్రగతికివేదిక'అనినిరూపించిన అధికారి ఆయన పేరు బి.రాహుల్, ఐఏఎస్. భద్రాచలం ఐటీడీఏ పీఓగా బాధ్యతలుచేపట్టిననాటినుంచి, గిరిజనగుండెచప్పుళ్లనుఅర్థంచేసుకుంటూ. ఆఅడవిబిడ్డలముఖాల్లోచిరునవ్వులు నింపడమేలక్ష్యంగాసాగించిన 'నిశ్శబ్ద విప్లవం' ఇది రెండేళ్ల కాలం పదులకొద్దీసంస్కరణలు. అక్షరాస్యతలో 'ఉద్దీపకం'నుంచి. గిరిజన కళలకు చిరునామాగా మారిన మ్యూజియం వరకు. 'రాహుల్,మార్క్'పాలనగిరిజనచరిత్రలోకొత్తఅధ్యాయాన్ని లిఖించింది. ఆదివాసి సంఘాలే స్వయంగా 'ఆదివాసీ వికాస రత్న'అనికీర్తించగా, దేశంలోనే ఉత్తమ ప్రాజెక్టుఅధికారిగా కేంద్రం గుర్తించింది. ఆ 'ధీరోదాత్తుని' రెండేళ్ల అద్భుత ప్రస్థానంపై ప్రత్యేక కథనం.

"భద్రాచలం గిరిజన వికాస సారథి"

భద్రాచలం ఐటీడీఏ పీఓ బి.రాహుల్ ప్రస్థానంఒకస్ఫూర్తిదాయకప్రయాణం. రెండు వేలఇరవైనాలుగుజూన్ఇరవై ఐదో వ తేదీన భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టుఅధికారిగాబి.రాహుల్,ఐఏఎస్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. తన రెండేళ్ల పరిపాలనా కాలంలో గిరిజన ప్రాంతాల్లో ఒక విప్లవాత్మక మార్పును తీసుకువచ్చారు. కేవలం పరిపాలనా పరమైన నిర్ణయాలకే పరిమితంకాకుండా. గిరిజనసంస్కృతిని, విద్యను, జీవనోపాధిని ఉన్నత శిఖరాలకుచేర్చేలాఆయనఅనుసరించిన వ్యూహాలునేడుగిరిజనలోకానికి 'దిక్సూచి'గా నిలుస్తున్నాయి. గిరిజన సమాజంపట్లఆయనకుఉన్నఅంకితభావానికిగుర్తింపుగా. ఇరవైఐదుఆదివాసి సంఘాలు ఆయనను'ఆదివాసీ వికాసరత్న'అనేబిరుదుతోసత్కరించడం ఆయన కృషికి నిదర్శనం

"విద్యారంగంలోవిప్లవాత్మకమార్పులు"

"విద్యే ప్రగతికి సోపానం" అనినమ్మిన రాహుల్, గిరిజనవిద్యార్థులఅభ్యసన సామర్థ్యాన్ని పెంచేందుకు 'ఉద్దీపకం' కార్యక్రమాన్నిఅత్యంతప్రతిష్టాత్మకంగాఅమలుచేశారు. ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు ఇంగ్లీష్, గణితం, తెలుగు భాషల్లో పట్టు సాధించేలా ప్రత్యేకపుస్తకాలనురూపొందించారు. దీని ఫలితంగా తొంభై శాతం మంది విద్యార్థులుఉత్తమఫలితాలనుసాధించారు. రెండువేలఇరవైఐదు,రెండు వేల ఇరవై ఆరు లో దీనిని 1,2,3 ఉద్దీపకంవర్క్. బుక్. మార్పులుచేర్పులతోరూపొందించి6,7,8,9, తరగతులకుకాంపిటేటివ్. పరీక్షలకుసంబంధించినప్రత్యేకమైనవర్క్. బుక్. రూపొందిస్తున్నారు.

"కెరీర్ గైడెన్స్"




విద్యార్థుల్లోఉపాధిఅవకాశాలు, భవిష్యత్తు లక్ష్యాలపై అవగాహనకు గత సంవత్సరం గిరిజన విద్యా సంస్థల్లో కెరీర్. గైడెన్స్. ప్రోగ్రాంఅమలుచేశారు. టెన్త్, ఇంటర్ తర్వాతఅందుబాటులో కోర్సులు, కెరీర్అవకాశాలనుతెలియచేసే ఆరు కెరీర్ అవేర్ నెస్ ఫ్లెక్సీలు విద్యాసంస్థల్లో పెట్టి బాలబాలికలను ప్రోత్సహించారు. వినూత్నమైన ఈ ప్రోగ్రాం రాష్ట్ర స్థాయిలోనేగుర్తింపును పొందింది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని రకాల ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలల్లో భద్రాచలం ఐటిడిఏ ద్వారా చేపట్టిన కెరీర్ గైడెన్స్ ను అమలు చేయాలని ఉత్తర్వులు వెలువడటం గమనార్హం. రాష్ట్రంలోని ఏడు వందల పన్నెండు పీఎంశ్రీస్కూల్స్. లోఅమలుచేయాలనిస్కూల్ఎడ్యుకేషన్. డైరెక్టర్ఉత్తర్వులు ఇచ్చారు.

"బడులు బాగుకోసం" ఐటీడీఏ నిధులతో గిరిజన విద్యా సంస్థలనుకార్పొరేట్. తరహాలోతీర్చిదిద్దారు. పినపాక, చర్ల, దుమ్ముగూడెం, అశ్వారావుపేట పాఠశాలల్లో నూతన తరగతి గదుల నిర్మాణం,?భద్రాచలం బాలురు, బాలికలఆశ్రమపాఠశాలల్లో నలభై ఎనిమిది లక్షల రూపాయల వ్యయంతోఅత్యాధునిక'ప్రీ–ఫ్యాబ్రికేటెడ్ డైనింగ్ హాళ్ల' ఏర్పాటు,?భద్రాచలం పట్టణంలో పదిహేనో వ ఆర్థికసంఘం నిధులతో ఇరవై ఏడు పాయింట్ తొమ్మిది లక్షలతో విద్యార్థుల కోసం ప్రత్యేకస్టడీహాల్. నిర్మాణం. ఇలాఎన్నో బడులబాగుకోసంనిర్మాణాలుచేపట్టారు.

"ఆర్థిక చేయూత"

ప్రతిష్టాత్మక ఐఐటీలు, నీట్, సెంట్రల్ యూనివర్సిటీలు, వైద్య కళాశాలల్లో సీట్లు పొందిన దాదాపు యాభైమంది గిరిజనవిద్యార్థినివిద్యార్థినులకువారి ఉన్నత చదువులకోసం యాభై వేల రూపాయలు నగదు సహాయం, లేక లాప్టాప్ లు అందించడం విశేషం.

"క్రీడా రంగంలో గిరిజన జయకేతనం"

గిరిజనక్రీడాకారులప్రతిభనువెలికితీసేందుకు హాకీ, రెజ్లింగ్, టేబుల్ టెన్నిస్, బాల్ బాడ్మింటన్, హ్యాండ్ బాల్, ఫుట్. బాల్. వంటినూతనక్రీడలనుమొదటిసారిగాగిరిజనపాఠశాలల్లో పరిచయం చేశారు. దీనిఫలితంగా ఐటీడీఏ వరుసగారెండోసారిఓవరాల్ ఛాంపియన్. షిప్‌లనుగెలుచుకోవడమే కాకుండా. జాతీయ స్థాయిలో పదులసంఖ్యలోవిద్యార్థులుఎంపికవ్వడం విశేషం అలాగే భద్రాచలంలో మినీస్టేడియంనిర్మాణానికిస్థలసేకరణ గావించి స్టేడియం నిర్మాణానికి నిధులు వచ్చేలా కృషి చేశారు.

"సంస్కృతికిపట్టం–ట్రైబల్. మ్యూజియం"

రాహుల్, పాలనలోగిరిజనసంస్కృతికి ఒక సరికొత్త గుర్తింపు లభించింది. భద్రాచలంలో ఆధునీకరించబడిన గిరిజన మ్యూజియం, ఒక సంవత్సర కాలంలోలక్షాయాభైవేలమందిసందర్శకులను ఆకర్షించటం విశేషం. దీని అభివృద్ధికిఢిల్లీనుంచికోటిరూపాయలునిధులుమంజూరుకావడం విశేషం. భద్రాచలం ట్రైబల్ మ్యూజియం "బెస్ట్ రూరల్ టూరిజం" (రెండు వేల ఇరవై ఐదు) అవార్డుకు ఎంపికై, పీఓ, రాహుల్, సిఎం చేతుల మీదుగా ఆఅవార్డునుఅందుకోవటంగమనార్హం. ఇదిలా ఉండగా. భద్రాచలం ఐటిడిఎపిఓరాహుల్, రెండువేలఇరవైనాలుగుపార్లమెంటుఎన్నికలసందర్భంగానిర్వహించినఎన్నికలవిధులకు గాను రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా"బెస్ట్ఎలక్టోరల్. ప్రాక్టీసెస్అవార్డ్"నుఅందుకున్నారు.

"కోయ భాషాభిమానం"

కోయ భాషకు సముచిత గౌరవం ఇస్తూ, అధికారిక ఆహ్వాన పత్రికలు, ప్రశంసా పత్రాలను కోయ భాషలోనే రూపొందించడం ఆయన నిబద్ధతకు నిదర్శనం. దీనితోపాటుఆయనస్వయంగా ప్రభుత్వ కార్యక్రమాల్లో కోయ భాషలో మాట్లాడుతుండడం గమనార్హం.


"ఇలవేల్పుల పుస్తకం"

ఆదివాసికోయగిరిజనతెగలుపూజించే వారిపూర్వీకులమరియుకుటుంబ దైవాలవివరాలనువెలుగులోకితీసుకొచ్చారుపిఓ, బి. రాహుల్, ఇందుకోసంఇలవేల్పులపుస్తకాన్నిరూపొందించారు. తదుపరి తరాల కోసం వారి సంపన్న సాంస్కృతిక వారసత్వం, సంప్రదాయాలు, ఆచారాలు మరియు మౌఖిక చరిత్రను భద్రపరచడం దీని ముఖ్యఉద్దేశ్యం. పీఓ. మార్గదర్శకత్వంలో, గిరిజన పెద్దలు మరియు సాంప్రదాయపూజారులసహకారంతో ఈ ప్రక్రియను చేపట్టారు. ఇందులో వందలాది గిరిజన ఇంటిపేర్లు, పవిత్ర పూజాస్థలాలుమరియుకోయసమాజపుసాంస్కృతికపద్ధతులుపొందుపరచబడ్డాయి.?ఈ పుస్తకం వివిధ గిరిజన తెగల మధ్య పరస్పర అవగాహన మరియుసంబంధాలనుపెంపొందించడానికిఒకవేదికగాఉపయోగపడుతుంది. కోయపూర్వీకులు, ఇలవేల్పుల వివరాలతో కూడిన పుస్తకాన్ని మంత్రిసీతక్కచేతులమీదుగాఆవిష్కరించి, గిరిజన చరిత్రనుభావితరాలకు అందించారు.

"ఆర్థిక ప్రగతికి 'భద్రగిరి మార్ట్'"

గిరిజన ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించే లక్ష్యంతో భద్రాచలంలో 'భద్రగిరి మార్ట్'ను ఏర్పాటు చేశారు. గిరిజనసేంద్రీయఉత్పత్తులను, గిరిజనమహిళలుతయారుచేస్తున్న వస్తువులు మరియు తినుబండారాలను పట్టణ ప్రజలకు అందుబాటులోకి తెస్తూ, గిరిజనగృహాలకుఆర్థికభరోసానిచ్చేఈకేంద్రంనేడుగిరిజన ఉత్పాదకాలకు ప్రధాన వేదికగా మారింది "ఎవరెస్ట్ శిఖరం ఎక్కి జై రాహుల్, అని" పెనుబల్లి మండలం వి.ఎం బంజర్ గ్రామానికి చెందిన బి.మోతీ కుమార్, అనే గిరిజన యువకుడు ఎవరెస్ట్ నెట్టింటవైరల్అయింది."సార్, గిరిజనుల సంక్షేమంకోసంమీరుపడుతున్న కష్టానికి ప్రతిఫలంగా, మీపై ఉన్న అభిమానంతో ఈ ఫ్లెక్సీని తీసుకొని వచ్చాను ధన్యవాదాలు అని ఆ యువకుడు సందేశం పంపించడం జరిగింది. ఒక ఐఏఎస్ అధికారి పట్ల గిరిజనయువతకుఉన్న ఈఅచంచలమైన ప్రేమాభిమానాలు, ప్రజా సేవకు పారదర్శకమైనపాలనతోడైతేఎలాంటి ఫలితాలు ఉంటాయో అనడానికి నిదర్శనం

అక్షరకలం
తెలుగు దినపత్రిక





# కెనడా- బోస్నియా మ్యాచ్ డ్రా

: ఫిఫా ప్రపంచ కప్ 2026 గ్రూప్–బీ ప్రారంభ మ్యాచ్ ఫుట్‌బాల్ అభిమానుల్లో తీవ్ర ఉత్కంఠను రేపింది. టొరంటోలోని బీఎమ్‌ఓ స్టేడియం వేదికగా జరిగిన పోరులో సహ ఆతిథ్య దేశమైన కెనడా, బోస్నియా–హెర్జెగోవినా జట్ల మధ్య జరిగిన మ్యాచ్ 1–1 గోల్స్‌తో డ్రాగా ముగిసింది. మ్యాచ్ చివరి వరకు బోస్నియా ఆధిక్యంలో ఉంది. అందరూ ఆ జట్టే గెలుస్తుందని అనుకున్నారు. కానీ, చివరి నిమిషాల్లో కెనడా స్టార్ స్ట్రైకర్ కైల్ లారిన్ సబ్‌స్ట్యూట్‌గా వచ్చి అద్భుతమైన గోల్ చేశాడు. దీంతో జట్టును పరాజయం నుంచి రక్షించాడు. దీంతో ఈ టోర్నీలో ఇరు జట్లు చెరో పాయింట్‌తో తమ ఖాతాలను తెరిచాయి. ఇదిలా ఉండగా, అంతర్జాతీయ ఫుట్‌బాల్‌లో కెనడా ఇప్పటివరకు ఆడిన ఏడు ప్రపంచకప్ మ్యాచ్‌ల్లో ఒక్క దాంట్లో కూడా గెలవకపోవడం గమనార్హం. మ్యాచ్ ప్రారంభమైన రెండో నిమిషంలోనే కెనడాకు గోల్ ఖాతా తెరవడానికి అవకాశం లభించింది. లూక్ డి ఫౌగెరోల్స్‌కు గోల్ పోస్ట్ సమీపంలో బంతి అందింది. కానీ, అతను గోల్ కొట్టడంలో విఫలమయ్యాడు. ఆ మరుసటి నిమిషంలోనే బోస్నియా కూడా ఎదురుదాడికి దిగింది. లభించిన ఫ్రీ కిక్‌ను గోల్‌గా మార్చడంలో బోస్నియా ఆటగాడు మెమిచ్ తడబడ్డాడు. మ్యాచ్ 10వ నిమిషంలో కెనడాకు గట్టి షాక్ తగిలింది. బోస్నియా ఆటగాడు మెమిచ్‌ను ప్రమాదకరంగా కింద పడేసినందుకు కెనడా డిఫెండర్ అలిస్టైర్ జాన్‌స్టన్‌కు అంపైర్ పసుపు కార్డు చూపించారు. మ్యాచ్ 21వ నిమిషంలో బోస్నియాకు లభించిన కార్నర్ కిక్‌ను ఆ దేశ ఆటగాడు ఇవాన్ బేసిక్ అత్యంత చాకచక్యంగా డి–బాక్స్ లోకి పంపాడు. అక్కడ సిద్ధంగా ఉన్న సీద్ కొలాసినాక్ ఆ బంతిని ఫ్లిక్ చేయగా, కేవలం రెండు గజాల దూరం నుంచి జోవో లుకిచ్ అద్భుతమైన హెడర్‌తో బంతిని గోల్ పోస్ట్‌లోకి పంపాడు. జోవో లుకిచ్‌కు ఇది అంతర్జాతీయ కెరీర్‌లో మొదటి గోల్ కావడం విశేషం. అంతేకాకుండా, 2014 తర్వాత ప్రపంచకప్‌లో బోస్నియా సాధించిన తొలి గోల్ ఇదే. ఈ గోల్‌తో బోస్నియా 1–0 తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. బోస్నియా ఖాతాలో గోల్ పడటంతో కెనడా ఒత్తిడిలో పడింది. స్టార్ ఆటగాడు జోనాథన్ డేవిడ్ గోల్ కోసం కొన్ని మంచి అవకాశాలను సృష్టించినప్పటికీ, బోస్నియా డిఫెండర్లు వాటిని తిప్పికొట్టారు. అయితే, సెకండాఫ్‌లో కెనడా చాకచక్యంగా ఆడింది. 53వ నిమిషంలో కెనడాకు మంచిఅవకాశం లభించింది.

# సెంచరీతో ఇషాన్ కిషన్ అరుదైన ఘనత!

టీమిండియా యువ బ్యాటర్ ఇషాన్ కిషన్ అరుదైన ఘనతను సాధించాడు. వన్డేల్లో అత్యంత వేగంగా 1000 పరుగుల మైలురాయి అందుకున్న ఆరో భారత బ్యాటర్‌గా నిలిచాడు. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా అఫ్ఘానిస్థాన్‌తో బుధవారం లక్నో వేదికగా జరిగిన రెండో వన్డేలో సెంచరీ చేయడం ద్వారా ఇషాన్ కిషన్ ఈ ఫీట్ సాధించాడు.కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌తో కలిసి అద్వితీయమైన బ్యాటింగ్ చేసిన ఇషాన్ కిషన్ 71 బంతుల్లో 14 ఫోర్లు, 4 సిక్సర్ల సాయంతో సెంచరీ మార్క్ అందుకున్నాడు. ఇషాన్ కిషన్‌కు ఇది రెండో వన్డే శతకం. 79 బంతుల్లో 14 ఫోర్లు, 7 సిక్సర్ల సాయంతో 125 పరుగులు చేసి క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. శుభ్‌మన్ గిల్‌తో కలిసి మూడో వికెట్‌కు 224 పరుగులు జోడించాడు.అయితే ఈ మ్యాచ్‌లో ఇషాన్ కిషన్ తన 33వ పరుగుతో వన్డేల్లో 1000 పరుగుల మైలురాయి అందుకున్నాడు. ఈ మ్యాచ్‌కు ముందు అతను 28 మ్యాచ్‌ల్లో 967 పరుగులు చేశాడు. అయితే 966 బంతుల్లోనే ఇషాన్ కిషన్ 1000 పరుగులు చేయడం గమనార్హం. వన్డేల్లో అతి తక్కువ బంతుల్లో 1000 పరుగులు చేసిన భారత ఆటగాళ్ల జాబితాలో ఇషాన్ కిషన్ ఆరో స్థానంలో నిలిచాడు. ఈ జాబితాలో హార్దిక్ పాండ్యా, కేదార్ జాదవ్, కపిల్ దేవ్, శుభ్‌మన్ గిల్, ఎంఎస్ ధోనీ ఇషాన్ కిషన్ కంటే ముందు వరుసలో ఉన్నారు.ఇషాన్ కిషన్‌తో పాటు శుభ్‌మన్ గిల్ కూడా శతకంతో చెలరేగడంతో ఈ మ్యాచ్‌లో భారత్ భారీ స్కోర్ దిశగా దూసుకెళ్తోంది. వన్డేల్లో అఫ్ఘానిస్థాన్‌పై అత్యంత వేగంగా సెంచరీ నమోదు చేసిన మూడో బ్యాటర్‌గా కూడా ఇషాన్ కిషన్ నిలిచాడు. ఇయాన్ మోర్గాన్, రోహిత్ శర్మ మాత్రమే ఈ జాబితాలో ఇషాన్ కిషన్ కంటే ముందున్నాడు.



# యశస్వి జైస్వాల్ ఆల్‌ఫార్మాట్ ప్లేయర్

టీమిండియా యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్‌పై మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ ప్రశంసల జల్లు కురిపించాడు. యశస్వి జైస్వాల్ ఆల్‌ఫార్మాట్ ప్లేయర్ అని, అతనికి వన్డేల్లో అవకాశం కల్పించాలని సూచించాడు. వైట్‌బాల్ క్రికెట్ ఆడే సామర్థ్యం యశస్వి జైస్వాల్‌కు ఉందని, కానీ జట్టులో చోటు లేదని తెలిపాడు.టెస్ట్ ఫార్మాట్‌లో రెగ్యులర్ ఓపెనర్‌గా కొనసాగుతున్న యశస్వి జైస్వాల్‌కు వన్డే ఫార్మాట్‌లో మాత్రం అవకాశం దక్కడం లేదు. రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ ఓపెనర్‌గా బరిలోకి దిగుతుండటంతో యశస్వికి వన్డే టీమ్‌లో చోటు లేకుండా పోయింది. ఒకవేళ వచ్చినా ఎక్కువగా బెంచ్‌కే పరిమితం కావాల్సి వస్తోంది. తాజాగా విరాట్ కోహ్లీ గాయంతో యశస్వి జైస్వాల్‌కు అఫ్ఘాన్‌తో మూడు వన్డేల సిరీస్ ఆడే అవకాశం వచ్చింది. కానీ తుది జట్టులో అవకాశం దక్కుతుందా? అంటే అవునని చెప్పలేని పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలోనే వీరేంద్ర సెహ్వాగ్.. భవిష్యత్తులో యశస్వి జైస్వాల్ మూడు ఫార్మాట్లలో ఆడుతాడని జోస్యం చెప్పాడు. 'యశస్వి జైస్వాల్ ఇప్పటివరకు కేవలం నాలుగు వన్డేలు మాత్రమే ఆడాడు. అందులో ఒక సెంచరీ నమోదు చేశాడు. కానీ తర్వాత అతనికి అవకాశాలు రాలేదు. ఎందుకంటే కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఓపెనర్‌గా బరిలోకి దిగుతున్నాడు. రోహిత్ శర్మ ఇంకా వన్డేల్లోనూ కొనసాగుతున్నాడు. దాంతో ఓపెనర్ స్లాట్ ఖాళీగా లేదు. త్వరలోనే రోహిత్ వన్డేలకు వీడ్కోలు పలికే అవకాశం ఉంది.అప్పుడు యశస్వి జైస్వాల్‌కు ఓపెనర్‌గా అవకాశం దక్కుతుంది. అయితే అతనికి రుతురాజ్ గైక్వాడ్ నుంచి పోటీ తప్పదు. జట్టులోకి ముగ్గురు ఓపెనర్లను తీసుకుంటే మాత్రం యశస్వి జైస్వాల్ తప్పకుండా ఉంటాడు. ఇప్పుడు కూడా రోహిత్, గిల్ ఇతర క్రికెటర్ ఎవరైనా అందుబాటులో లేకుంటే యశస్వి జైస్వాల్‌కే తుది జట్టులో చోటు దక్కుతుంది. అంతేకానీ, సరిగ్గా ఆడకపోవడం వల్ల యశస్విని పక్కన పెట్ట లేదు. ఛాన్స్ వచ్చినప్పుడు చక్కగా ఆడాడని మాత్రం మరవకూడదు. మరో ప్లేయర్ ఇషాన్ కిషన్‌కు కూడా ఎక్కువగా వన్డే ఫార్మాట్‌లో అవకాశాలు దక్కడం లేదు. అతను ఈ ఫార్మాట్‌లో ఫాస్టెస్ట్ డబుల్ సెంచరీ చేశాడు. అతను పరిగణనలోకి తీసుకోవాల్సిన క్రికెటర్. అయితే యశస్వి జైస్వాల్‌కు రాబోయే కాలంలో అన్ని ఫార్మాట్లలోనూ చోటు కల్పించాల్సిన అవసరం ఉంది.'అని సెహ్వాగ్ చెప్పుకొచ్చాడు. వీరేంద్ర సెహ్వాగ్ వ్యాఖ్యలతో మాజీ క్రికెటర్ మనోజ్ తివారి కూడా ఏకీభవించాడు. యశస్వి జైస్వాల్‌ను తప్పకుండా జట్టులోకి తీసుకోవాలని సూచించాడు. వన్డే ప్రపంచకప్ 2027 తర్వాత ఇద్దరూ క్రికెటర్లు రిటైర్మెంట్ తీసుకుంటారని, వారి స్థానాలను భర్తీ చేసే ఆటగాళ్లలో యశస్వికే తొలి ప్రాధాన్యత ఇవ్వాలని తివారి అభిప్రాయపడ్డాడు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక






# బాక్సాఫీస్ వద్ద కాక్‌టెయిల్-2 సంచలనం

బాలీవుడ్‌లో మోస్ట్ అవేటెడ్ సీక్వెల్ మూవీగా థియేటర్లలోకి వచ్చింది 'కాక్‌టెయిల్ 2'. షాహిద్ కపూర్, రష్మిక మందన్న, కృతి సనన్ జంటగా హోమి అదాజానియా దర్శకత్వంలో వచ్చిన కాక్‌టెయిల్ బాక్సాఫీస్ వద్ద అదిరిపోయే ఓపెనింగ్స్ రాబట్టింది. మొదటి వీకెండ్‌లోనే ఈ సినిమా ఇండియా వ్యాప్తంగా భారీ వసూళ్లతో దూసుకెళ్తోంది. మూడు రోజుల్లోనే మంచి హోల్డ్ సాధించి ట్రేడ్ వర్గాల్లో పాజిటివ్ వైబ్స్ క్రియేట్ చేసింది. ఈ సినిమా బాక్సాఫీస్ ప్రయాణాన్ని గమనిస్తే.. మొదటి రోజు నుంచే సాలిడ్ కలెక్షన్లు నమోదయ్యాయి. మొదటి రోజు రూ. 115.39 కోట్లు, రెండవ రోజు రూ. 19.25 కోట్లు, మూడవ రోజు ఆదివారం రూ. 20.22 కోట్లు రాబట్టి సూపర్ స్ట్రాంగ్ గా హోల్డ్ చేసింది. మొత్తంగా చూసుకుంటే మూడు రోజుల మొదటి వీకెండ్‌లో 'కాక్‌టెయిల్ 2' ఆల్ ఇండియా ట్రాక్డ్ గ్రాస్ కలెక్షన్స్ రూ. 54.86 కోట్లకు అటు ఇటుగా నమోదు చేసింది. సీక్వెల్ హైప్ కు తోడు మౌత్ టాక్ బాగుండటంతో సాలిడ్ కలెక్షన్స్ రాబట్టింది. బాలీవుడ్ బాక్సాఫీస్ పరంగా ఇదొక అద్భుతమైన వీకెండ్ ఓపెనింగ్ అని చెప్పొచ్చు. అయితే పోటీలో మరే ఇతర సినిమాలు లేకపోవడం ఈ సినిమా రన్ కు కాస్త కలిసొచ్చే అంశం. మరి వీక్‌డేస్‌లో ఈ సినిమా ఎలాంటి ఇంపాక్ట్ క్రియేట్ చేస్తుందో చూడాలి. రూ. 150కోట్లతో తెరకెక్కిన కాక్‌టెయిల్ 2 ఫైనల్ రన్ లో ఎంత సాధిస్తుందో చూడాలి.



# బాహుబలి: ది ఎటర్నల్ వార్

కీలక అప్‌డేట్‌ను అందించిన ప్రభాస్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ అభిమానులకు మరో సర్‌ప్రైజ్ అందించారు. ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన 'బాహుబలి' ఫ్రాంచైజీ నుంచి వస్తున్న కొత్త యానిమేషన్ ప్రాజెక్ట్ 'బాహుబలి: ది ఎటర్నల్ వార్'కు సంబంధించిన కీలక అప్‌డేట్‌ను ప్రభాస్ తన అధికారిక ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా వెల్లడించారు. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేస్తూ అభిమానుల్లో భారీ ఆసక్తిని పెంచారు. ప్రస్తుతం ఈ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. యానిమేషన్ రూపంలో ప్రభాస్ యోధుడి అవతారంలో కనిపించడం అభిమానులకు గూస్‌బంప్స్ కలిగిస్తోంది. 'బాహుబలి' ప్రపంచాన్ని మరోసారి ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్న ఈ ప్రాజెక్ట్‌పై అంచనాలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. ప్రపంచంలోని అత్యంత ప్రతిష్టాత్మక యానిమేషన్ ఉత్సవాల్లో ఒకటిగా గుర్తింపు పొందిన ఫ్రాన్స్‌లోని 'అన్నెసీ ఇంటర్నేషనల్ యానిమేషన్ ఫిల్మ్ ఫెస్టివల్ 2026'లో 'బాహుబలి: ది ఎటర్నల్ వార్' ఎంపిక కావడం భారతీయ సినీ పరిశ్రమకు గర్వకారణంగా మారింది. ఈ ఫెస్టివల్‌లో నిర్వహించే 'వర్క్ ఇన్ ప్రోగ్రెస్' సెషన్‌లో ఈ ప్రాజెక్ట్‌ను ప్రదర్శించనున్నారు. ప్రపంచ వ్యాప్తంగా యానిమేషన్ రంగానికి చెందిన ప్రముఖులు, స్టూడియోలు, నిర్మాతలు, దర్శకుల సమక్షంలో ఈ ప్రాజెక్ట్ ప్రదర్శించబడనుండటం విశేషం. ప్రభాస్ ఈ విషయాన్ని సోషల్ మీడియాలో పంచుకుంటూ తన ఆనందాన్ని అభిమానులతో పంచుకున్నారు. ఆయన చేసిన పోస్ట్ కొద్ది నిమిషాల్లోనే లక్షలాది లైక్స్, వేలాది కామెంట్లను సొంతం చేసుకుంది.

# పవన్‌తో దర్శకుడు మెహర్ రమేశ్ భేటీ

### కూతరు పెళ్లికి రావాలంటూ ఆహ్వానం

దర్శకుడు మెహర్ రమేశ్.. ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను కలిశారు. త్వరలో జరగనున్న తన కుమార్తె వివాహానికి హాజరుకావాలని ఆహ్వానించారు. ఈ ఫొటోలను ఎక్స్ వేదికగా పంచుకున్న దర్శకుడు.. ఎన్నేళ్లయినా పవన్‌తో తన బంధం శాశ్వతమని పేర్కొన్నారు. కొన్నేళ్ల క్రితం విజయవాడలో జరిగిన నా పెళ్లికి పవన్ వచ్చి నన్ను ఆశీర్వదించారు. ఈరోజు నేను విజయవాడ వచ్చి నా కుమార్తె పెళ్లికి పవన్‌ను ఆహ్వానించాను. ఇది నాకు దక్కిన గౌరవంగా భావిస్తున్నాను. కాలం మారుతుంది.. తరాలు మారతాయి.. కానీ మా సోదర బంధం శాశ్వతం' అంటూ పంచుకున్న ఫొటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

## మతసామరస్యానికి ప్రతీక.. పీర్ల అలాయ్ బలాయ్

### భక్తిశ్రద్ధలతో పీర్ల ఊరేగింపు

### వైభవంగా తాటికొల్ మొహరం వేడుకలు





**అక్షరకలం దేవరకొండ**

హిందూ, ముస్లింల నడుమ దశాబ్దాల మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే మొహరం (పీర్ల) పండుగ వేడుకలు దేవరకొండ పరిధిలోని తాటికొల్ గ్రామంలో అంగరంగ వైభవంగా జరిగాయి. శుక్రవారం గ్రామ వీధుల్లో పీర్ల ఊరేగింపు అత్యంత భక్తిశ్రద్ధలతో సాగింది. భక్తులు పీర్ల సాక్షిగా మొక్కుబడులు చెల్లించుకున్నారు.

**కనులవిందుగా పీర్ల ఆలింగనం...**

ఈ వేడుకల్లో భాగంగా కామేపల్లి, తాటికొల్ గ్రామాలకు చెందిన పీర్లు ఒకరినొకరు కలుసుకుని 'అలాయ్ బలాయ్' (ఆలింగనం) చేసుకున్న ఘట్టం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ అద్భుతమైన సాంప్రదాయ ఘట్టాన్ని తిలకించడానికి, పీర్ల సేవలో తరించడానికి స్థానిక ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. పీర్ల చుట్టూ భక్తులు 'హుస్సేన్.. దుల్యా..' అంటూ ఆడుతూ, పలారాలు సమర్పించి భక్తిపారవశ్యంలో మునిగితేలారు. గ్రామ పెద్దలు, యువకులు ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా పర్యవేక్షించారు.

## లిటిల్ చాంపియన్ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలి -- ఎస్ఎఫ్ఐ డిమాండ్

**అక్షరకలం నల్గొండ**



అనుమతులు లేకుండా తరగతులను నిర్వహిస్తున్న గుర్రంపోడు మండల కేంద్రంలోని 'లిటిల్ చాంపియన్ స్కూల్' పై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. స్కూల్‌కు 7వ తరగతి వరకే అనుమతి ఉన్నా, నిబంధనలకు విరుద్ధంగా 8, 9, 10 తరగతుల అడ్మిషన్లు తీసుకుంటూ తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. గత ఏడాది అనుమతి లేకుండానే 8వ తరగతి నడిపి, గ్రామీణ విద్యార్థులను అర్బన్ స్కూల్ విద్యార్థులుగా చూపించి నష్టం చేశారు. వేలాది రూపాయల ఫీజులు వసూలు చేస్తూ తప్పుడు హామీలు ఇస్తున్నారు. నిబంధనలు ఉల్లంఘించిన స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవడంతో పాటు, వారికి సహకరిస్తున్న మండల విద్యా అధికారి పై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## గిరిజనుల అభ్యున్నతి కాంగ్రెస్‌తోనే సాధ్యం- ఎమ్మెల్యే బాలు నాయక్

**అక్షరకలం దేవరకొండ**

గిరిజనులకు రాజ్యాంగబద్ధమైన హక్కులు కల్పించి, వారి సామాజిక, ఆర్థిక అభివృద్ధికి బాటలు వేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన 'ఇందిరమ్మ ఆశీర్వాద బస్సు యాత్ర -- ఎస్టీ రిజర్వేషన్ స్వర్ణోత్సవ వేడుకల'లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని



ప్రసంగించారు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ తీసుకున్న దూరదృష్టి నిర్ణయాల వల్లే గిరిజన సమాజానికి విద్యా, ఉద్యోగ అవకాశాలు దక్కాయని ఆయన గుర్తుచేశారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం కూడా గిరిజన సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, విద్య, ఉపాధి, ఇళ్ల నిర్మాణ రంగాల్లో ప్రత్యేక నిధులు కేటాయిస్తోందని పేర్కొన్నారు. గిరిజనుల ఆత్మగౌరవం, హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ నిరంతరం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు గిరిజన ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, గిరిజన సంఘాల నాయకులు మరియు భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభను

# విజయవంతం చేయండి

### మేయర్ బుర్రి చైతన్య

### రూ. 13 వేల కోట్ల రోడ్డు పనులకు శంకుస్థాపన

### ఎన్జీ కళాశాల సభకు 60 వేల మందితో జన సమీకరణ

### గుమ్ముల మోహన్ రెడ్డి

### మంత్రి కోమటిరెడ్డి క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ సన్నాహక సమావేశం

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**



ఈ నెల 28న కనగల్ మండల కేంద్రంలో రూ. 13 వేల కోట్ల వ్యయంతో నిర్మించే ఆర్ అండ్ బి హ్యాం రోడ్ల పనుల పైలాన్ శంకుస్థాపన అనంతరం, ఎన్జీ కళాశాలలో నిర్వహించే సీఎం రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభకు పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని నల్లగొండ నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంప్ కార్యాలయంలో, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి అధ్యక్షతన సీఎం సభ విజయవంతంపై సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. మంత్రి కోమటిరెడ్డి సహకారంతో నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్‌లో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు అందిస్తోందని తెలిపారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. ఓటరు సవరణ కార్యక్రమం (సర్ ) పై ఎవరూ నిర్లక్ష్యం వహించవద్దని, బూత్ స్థాయి కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ నెల 28న జరిగే సభకు నల్గొండ నియోజకవర్గం నుంచి 60 వేల మందికి పైగా జన సమీకరణ చేస్తామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఈ సభలో మరిన్ని అభివృద్ధి పనులు ప్రకటిస్తారని, రూ. 430 కోట్లతో ఎస్ఎల్బీసీ కాలువ లైనింగ్ పనులు కూడా జరుగుతున్నాయని వివరించారు. మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, తిప్పర్తి మాజీ జెడ్పీటీసీ పాశం రామ్ రెడ్డి మాట్లాడుతూ.. నల్గొండ అభివృద్ధే ధ్యేయంగా మంత్రి కోమటిరెడ్డి పనిచేస్తున్నారని, సభ విజయవంతానికి ప్రజాప్రతినిధులంతా కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ మహమ్మద్ అష్రఫ్ అలీ అమేర్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డుపల్లి లక్ష్మీ శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్లు ఆలకుంట నాగరత్నం రాజు, పాశం సంపత్ రెడ్డి, పలువురు కార్పొరేటర్లు, సర్పంచులు, కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి నల్గొండ పర్యటన

### ఏర్పాట్లపై స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఉన్నత స్థాయి సమీక్ష

### రూ.13,006 కోట్ల హ్యాం రోడ్ల శంకుస్థాపన

### బహిరంగ సభ వేదికలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన వికాస్ రాజ్

### పర్యటన ఆసాంతం సవ్యంగా సాగేలా కలెక్టర్, ఎస్పీలకు ఆదేశాలు

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**





రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఆదివారం నాటి నల్గొండ జిల్లా పర్యటన ఆసాంతం ఎలాంటి ఇబ్బందులు లేకుండా సవ్యంగా సాగేలా ఏర్పాట్లు ఉండాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, రవాణా శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ అన్నారు. శుక్రవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రం లోని ఎన్ జి కళాశాల మైదానంతో పాటు, కనగల్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఆవిష్కరించనున్న 13006 కోట్ల రూపాయల హ్యాం రోడ్ల శంకుస్థాపన పైలాన్ ను పరిశీలించారు. ముందుగా ఎన్జీ కళాశాల మైదానంలో రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరుకానున్న భారీ బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా బహిరంగ సభకు హాజరయ్యే ప్రజలను ఉద్దేశించి రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రసంగించే సభా వేదిక, అలాగే సభకు హాజరయ్యే ప్రజల కోసం చేసిన ఏర్పాట్లు, టెంట్లు, జర్మన్ హాంగర్స్, లైటింగ్, సౌండ్, ఎల్ఈడి ,బ్యారికేడింగ్, ఇలా ఒక్కో అంశాన్ని సంబంధిత అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఏర్పాట్లు అన్ని పకడ్బందీగా ఉండాలని, ఎక్కడ లోటు జరగకుండా చూసుకోవాలని, ముఖ్యమంత్రి నల్గొండ జిల్లాలో అడుగుపెట్టినప్పటి నుండి తిరిగి వెళ్ళిపోయే వరకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పర్యటన మొత్తం సవ్యంగా సాగేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా వర్షాన్ని దృష్టిలో ఉంచుకొని అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు చేయాలని చెప్పారు. కాగా ఎన్జీ కళాశాల మైదానంలో ఒకవైపు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రసంగించే బహిరంగ వేదిక, దానికి ఎదురుగా ప్రజలు ఆసీనులయ్యేందుకు కుర్చీలు, వర్షం వచ్చినా తట్టుకునే లా జర్మన్ హాంగర్స్ తో టెంట్ల ఏర్పాట్లు జరుగుతున్నాయి. అదేవిధంగా వేదిక ఎడమవైపున కూడా టెంట్లు వేస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్జీ కళాశాల మైదానం చేరుకున్న వెంటనే రెండువైపులా ఉండే ప్రజలకు అభివాదం చేసే విధంగా గ్రౌండ్లో ఇదివరకే ఉన్న కాంక్రీట్ వేదికను కూడా సిద్ధం చేయాలని, అక్కడినుండి రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజలకు అభివాదం చేసేలా చర్యలు తీసుకోవాలని, ఇందుకుగాను ముఖ్యమంత్రి ర్యాంప్ లేదా వాహనం ద్వారా అక్కడికి వచ్చేలా ఏర్పాటు చేయాలని, గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని చెప్పారు. ముఖ్యమంత్రి సభకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు కల్పించాలని ఆయన జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, ఎస్పీ శరత్ చంద్ర పవర్ లను ఆదేశించారు. ఈ సందర్భంగా వికాస్ రాజ్ జిల్లా పోలీసు శిక్షణ కేంద్రంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వివరాలు కూడా ఎస్పీ ద్వారా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన జిల్లా కలెక్టర్, ఎస్పీ, జిల్లా అధికారులతో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి కనగల్ మార్కెట్ యార్డు సమీపంలో ఆవిష్కరించనున్న హ్యాంరోడ్ల పైలాన్ ను పరిశీలించారు. పైలాన్ కు వినియోగించే రంగులు, సుందరీకరణ పనులు అన్నింటి గురించి ఆర్ అండ్ బి అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. అక్కడ కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని చెప్పారు. పక్కనే ఉన్న హెలిప్యాడ్ ను కూడా ఆయన పరిశీలించారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, ఎస్పీ శరత్ చంద్ర పవర్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, ఆర్ అండ్ బి, హ్యాం రోడ్ల సీఈ వి. వెంకటేశ్వర రావు, రోడ్లు భవనాల సిఈ రాజేశ్వర్ రెడ్డి, ఎస్ఈ శ్రీధర్ రెడ్డి, డిప్యూటీ ఇంజనీరు గణేష్, డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ వాణి, సంబంధిత జిల్లా అధికారులు, రెవెన్యూ, పోలీస్, మున్సిపల్, పంచాయతీరాజ్ అధికారులు ఉన్నారు.

# అవగాహన కార్యక్రమం

**రాజన్న సిరిసిల్ల జిల్లా:**

అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా తెలంగాణ లీగల్ ఫోర్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమంలో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని యువకులు మరియు కళాశాల విద్యార్థిని విద్యార్థులతో సిరిసిల్ల అంబేద్కర్ చౌక్ నుండి పద్మనాయక ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ విప్ మరియు వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జండా ఊపి ర్యాలీ ప్రారంభించగా జిల్లా కలెక్టర్ గరీమా అగ్రవాల్ తో పాటు పోలీస్ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు యువకులు ఈ ర్యాలీలో పాల్గొని అనంతరం సిరిసిల్ల పట్టణంలోని ఒక ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ...ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత అసెంబ్లీలో మొట్టమొదటిసారిగా తెలంగాణను గంజాయి రహిత రాష్ట్రంగా మారుస్తామని నో గంజాయి నో డ్రగ్స్ అనేటువంటి ఆలోచనలతో అన్ని పార్టీల మద్దతు తీసుకొని యువత మత్తు పదార్థాల బాటను వీడండి మైదానాల బాటను పట్టండి అనే నినాదంతో ముందుకు వెళ్లామని, మత్తు పదార్థాల బారీన పడిన యువతకు కౌన్సిలింగ్ ఇప్పించి పోలీస్ ద్వారా కౌన్సిలింగ్ సెంటర్ల ద్వారా వైద్యుల ద్వారా ఆంటీ డ్రగ్స్ సెంటర్లను ఏర్పాటుచేసి యువతను సన్మార్గంలో నడిపిస్తున్నామని, యువత చెడు స్నేహాలను వీడి మత్తు పదార్థాలను బారిన పడకుండా చెడు మార్గాన్ని వీడి మంచి మార్గాన్ని ఎంచుకోవాలని పిలుపునిస్తున్నట్టు ఆది శ్రీనివాస్ తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీసులు శాంతి భద్రతతో పాటు సామాజిక బాధ్యతగా డ్రగ్స్ నిర్మూలనలో మరియు రోడ్డు భద్రతలో కీలకంగా సామాజిక రుగ్మతలను రూపుమాపడానికి అసాంఘిక దురాలోచనను దూరం చేయడానికి యువతను సన్మార్గంలో నడపడానికి మత్తు పాదాలను దూరంగా ఉంచే కార్యక్రమానికి నేను సైతం అంటూ సిరిసిల్ల పోలీసుల పాత్ర అభినందనీయమని ఆది శ్రీనివాస్ అన్నారు. అనంతరం డ్రగ్స్ నిర్మూలన మీద వివిధ పాఠశాల, కళాశాల విద్యార్థులు చేసిన డ్రగ్స్ నిర్మూలన ప్రదర్శన అందర్నీ ఆకట్టుకుంది.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# నల్గొండ నరమేధం వీడింది




## పిన్ని ఇంట నలుగురి నిలువునా నరికిన అక్క అల్లుడు... భార్య స్కెచ్, భర్త అమలు

### యూట్యూబ్‌లో క్రైమ్ వీడియోలు చూసి పక్కా ప్లాన్

### 72 గంటల్లో ఛేదించిన పోలీసులు

### నలుగురు నిందితుల అరెస్ట్

### రూ. 3 లక్షల నగదు, కారు, బంగారం స్వాధీనం

### వివరాలు వెల్లడించిన ఎస్పీ శరత్ చంద్ర పవార్

అక్షరకలం నిఘవిభాగం

నల్గొండ నగరాని మాత్రమే కాకుండా రెండు రాష్ట్రాలను ఉలిక్కిపడేలా చేసిన తెలంగాణ కాలనీ నలుగురి దారుణ హత్యల ఉదంతం సుఖాంతమైంది. పాత కక్షలు, ఆర్థిక ఇబ్బందులు, ధనాశతో కన్నవారి కంటే ఎక్కువగా చూసుకోవాల్సిన పిన్ని కుటుంబాన్నే అత్యంత కిరాతకంగా నరికి చంపిన నిందితుల గుట్టును పోలీసులు కేవలం 3 రోజుల్లోనే రట్టు చేశారు. ఈ ఘోరానికి ఒడిగట్టిన ప్రధాన సూత్రధారి, మృతురాలి అక్క అల్లుడు సయ్యద్ అస్లాం (ఏ -1) తో పాటు, అతనికి సహకరించిన భార్య తబస్సుం (ఏ -2), స్నేహితుడు మహమ్మద్ సోహైల్ (ఏ -3), దొంగ బంగారం కొనుగోలు చేసిన వ్యాపారి హేమంత్ కుమార్ (ఏ -4) లను నల్గొండ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. నిందితుల నుండి ఒక మహీంద్రా మరాజో కారు, రూ. 3 లక్షల నగదు, 5 తులాల కరిగించిన బంగారు ముద్ద, హత్యకు ఉపయోగించిన కత్తి, ల్యాండ్ డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు.

**అవమానించారనే కక్ష..**

**ఇంట్లో డబ్బే లక్ష్యం...**

ఎస్పీ తెలిపిన వివరాల కథనం ప్రకారం.. హైదరాబాద్ గండిపేటకు చెందిన టాక్సీ డ్రైవర్ సయ్యద్ అస్లాం జల్సాలకు అలవాటు పడి అప్పులపాలయ్యాడు. నల్గొండలో ప్రైవేట్ టీచర్‌గా పని చేసే తన భార్య పిన్ని హసీనా వద్ద గతంలో లక్ష రూపాయలు అప్పు తీసుకున్నాడు. ఇటీవల భార్య గర్భవతి కావడం, కొత్త కారు కొనాలనే సాకుతో మరో లక్ష అడగ్గా హసీనా నిరాకరించి, పాత బాకీ ఇవ్వాలంటూ గట్టిగా మందలించింది. దీన్ని అవమానంగా భావించిన అస్లాం, హసీనా ఇంట్లో భారీగా నగదు, బంగారం ఉందన్న సమాచారంతో ఎలాగైనా దొంగతనం చేయాలని భార్య తబస్సుంతో కలిసి స్కెచ్ వేశాడు. ఫిబ్రవరిలో ఒకసారి తాళాలు పగులగొట్టి ప్రయత్నించి విఫలమవడంతో, ఈసారి హసీనాను చంపైనా సరే బంగారం దోచుకోవాలని డిసైడ్ అయ్యాడు. ఇందుకోసం "హత్య చేసి పోలీసులకు దొరకకుండా ఎలా తప్పించుకోవాలి?, శవాలు ఎన్ని రోజులకు కుళ్లిపోతాయి?" అంటూ యూట్యూబ్‌లో వందల క్రైమ్ వీడియోలు చూసి పక్కా ప్రణాళిక సిద్ధం చేసుకున్నాడు.

**-తెల్లవారుజామున నరమేధం.. సాక్ష్యం లేకుండా చిన్నారిని కూడా...**

పథకం ప్రకారం.. ఈ నెల 19న జమ్మి కత్తితో కారులో




నల్గొండకు వచ్చిన అస్లాం, అర్ధరాత్రి హసీనా ఇంటి కాంపౌండ్ గోడ దూకి నక్కి ఉన్నాడు. తెల్లవారుజామున 5 గంటల సమయంలో హసీనా తలుపు తీసి బయటకు రాగానే ఒక్కసారిగా ఆమె మెడపై కత్తితో దాడి చేసి చంపేశాడు. ఆ కేకలు విని కాపాడటానికి వచ్చిన ఆమె భర్త సుల్తాన్‌ను, ఎదురుతిరిగి ఐరన్ రాడ్‌తో దాడి చేసిన కొడుకు ముజమ్మిల్‌ను కూడా అత్యంత ఘోరంగా నరికి చంపాడు. ఈ పెనుగులాటలో అస్లాం చేతికి, కాళ్లకు గాయాలయ్యాయి. అంతటితో ఆగకుండా, భయంతో మంచం కింద దాక్కున్న 12 ఏళ్ల చిన్నారి అఫ్రూరా తను గుర్తుపడుతుందనే క్రూరత్వంతో, సాక్ష్యం మిగల్చకూడదని మంచం కింద నుండి లాగి మెడపై పొడిచి హతమార్చాడు. అనంతరం బీరువాలోని 5 తులాల బంగారం, పత్రాలు దోచుకుని, శవాలపై చాపలు కప్పి, బయట గేటుకు తాళం వేసి హైదరాబాద్ పారిపోయాడు. ఆ బంగారాన్ని దిల్ షుక్ నగర్‌లోని జ్యువెలరీ షాపులో రూ. 5.30 లక్షలకు తాకట్టు పెట్టాడు.

**-సాంకేతిక పరిజ్ఞానంతో వేట...**

మృతదేహాలు కుళ్లిపోయి వాసన రావడంతో 22వ తేదీన వెలుగుచూసిన ఈ కేసును పోలీసులు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఎస్పీ ఆదేశాలతో రంగంలోకి దిగిన డి.ఎస్.పి కె. శివరాం రెడ్డి నేతృత్వంలోని 7 ప్రత్యేక బృందాలు సీసీటీవీ ఫుటేజ్, సెల్ ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా దర్యాప్తు చేపట్టి, శుక్రవారం నార్కట్‌పల్లి ఫ్లైఓవర్ వద్ద నిందితులను చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నారు. కేవలం 72 గంటల్లోనే ఇంతటి క్లిష్టమైన కేసును ఛేదించిన వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఇతర సీఐలు, ఎస్సైలు, సీసీఎస్ బృందాన్ని ఎస్పీ శరత్ చంద్ర పవార్ ప్రత్యేకంగా అభినందించి, రివార్డ్ లను ప్రకటించారు.

# చిల్లు పడ్డ గుండెను బాగుచేయించండి సారూ....

### కటిక పేదరికం, రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేద కుటుంబం .

### హార్థిక సహకారం కోరుతున్న అక్షర తండ్రి మడకం వెంకటేష్

### అక్షరాలు నేర్చుకుంటా...అక్షర.

అక్షర కలం/ పినపాక.



కటిక పేదరికం రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేద కుటుంబం లో జన్మించిన మడకం అక్షర (13) చిన్నతనం నుంచే గుండెకు రంధ్రం పడి గుండె జబ్బుతో బాధపడు తుంది. చిన్నారికి కనీసం నాలుగు నుంచి ఐదు లక్షల వరకు ఆపరేషన్ ఖర్చవుతుందని వైద్యులు చెప్పడంతో ఆర్థిక స్తోమత లేక, ఎవరిని ఏమి అడగాలో తెలియని అయోమయంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న ఆ కుటుంబాన్ని చూస్తే ప్రతి ఒక్కరూ చలించి పోవాల్సిందే. తండ్రి మడకం వెంకటేష్ టాటా మ్యాజిక్కు వాహనం నడుపుకుంటూ రోజు వచ్చే డబ్బుతో తన కూతురి ఆరోగ్య పరిస్థితి కోసం కొంత డబ్బు చికిత్సకు వెచ్చించి మిగతా డబ్బుతో ఇల్లు గడవడానికి సరిపోతుంది. అదనంగా తన కూతురి ఆపరేషన్ కు పెద్ద మొత్తంలో డబ్బులు సమకూర్చు కోలేని పరిస్థితి. దుమ్ముగూడెం మండలం గడ్డోరిగట్టు గ్రామం లో కొత్తగా నిర్మించిన డబల్ బెడ్రూం ఇళ్లలో ప్రస్తుతం నివాసం ఉంటున్నా రు. పదమూడు సంవత్సరాల మడకం అక్షర, చిన్న తనం నుండే గుండెకు చిల్లుపడి బయటకి వెళ్లలేక, నిలబడలేక మంచం లోనే పడుకొని ఉండడం జన్మనిచ్చిన తల్లిదండ్రులు వచ్చిపోయేవారు చిన్నారిని చూసి ప్రతి ఒక్కరు కంటనీరు పెట్టుకుంటు న్నారు. తల్లితండ్రులు చిన్నారి అక్షరకు గుండె జబ్బుకు వైద్యం చేయించుకునే ఆర్థిక స్తోమత లేకపోవడంతో మంచంలో పడుకొని ఉన్న అక్షరను చూసు కుంటు సహాయార్థుల కోసం వేయిక ళ్లతో ఎదురుచూస్తున్నారు. దయా హృదయలు అమాయకులైన ఆదివాసి మడకం వెంకటేష్ తన కూతురు అక్షర కు గుండె ఆపరేషన్ చేయించడానికి తమకు తోచిన సహాయం అందించాలని వేడు కుంటున్నారు. మీ ఆర్థిక సహాయంతో నా కూతురుకి మరో జన్మ ప్రసాదించి నట్లు అవుతుందని ఆపన్న హస్తము అందించే దయాహృదయలను వేడుకుంటు న్నారు. ప్రగతిశీల యువ జన సంఘం (పి వై ఎల్) జిల్లా ఉపా ధ్యక్షులు కామ్రేడ్ ముసలి సతీష్,పివై ఎల్ నాయకులు కుంజ జోగారావు మట్ట నరసింహరావులు చిన్నారి అక్షరను పరామర్శించి ఆ కుటుంబా నికి ధైర్యాన్ని అందించి 2000 రూపా యలు ఆర్థిక సహకారం అందించా రు. సందర్భంగా మడపం వెంకటేష్ ప్రగతిశీల యువజన సంఘం నాయ కులకు కృతజ్ఞతలు తెలిపారు. మరి మడకం అక్షరను ఆర్థికంగా ఆదుకుంటారని ఆశిద్దాం.

# బదిలీపై వెళ్తున్న కానిస్టేబుల్ ను సన్మానించిన ఎస్సై కిరణ్



గద్వాల జిల్లా అక్షర కలం ప్రతినిధి

అయిజ మండల పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ ఎం శ్రీనివాస్ సాధారణ బదిలీల్లో భాగంగా గద్వాల్ రూరల్ పోలీస్ స్టేషన్ కు బదిలీపై వెళ్తున్న సందర్భంగా శుక్రవారం అయిజ ఎస్సై కిరణ్ ఆధ్వర్యంలో పోలీసు సిబంది ఎం శ్రీనివాస్ కు శాలువాతో సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై కిరణ్ మాట్లాడుతూ బదిలీపై వెళ్తున్న కానిస్టేబుల్ ఎం శ్రీనివాస్ విధులు సక్రమంగా నిర్వహించారని మరియు బదిలీలు సాధారణమని అన్నారు. కానిస్టేబుల్ ప్రస్తుతం అయిజ పోలీస్ స్టేషన్ నుండి గద్వాల్ రూరల్ పీఎస్ కు బదిలీపై వెళు తున్నారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ జాయ్యన్న,కానిస్టేబుల్ లు రవి,వైకుంఠం, హర్ష,రమణ,రావినాయక్, రామాంజినేయులు, ఆకాష్, ప్రసాద్,నర్సిములు, రవి,పుష్ప,మీనాక్షి తదితరులు పాల్గొన్నారు.

# ఆయనవి ఆధారాల్లేని ఆరోపణలు: హరీష్ రావుకు ఎమ్మెల్యే కూనంనేని కౌంటర్

హైదరాబాద్,

సింగరేణి సంస్థలో అవినీతి జరిగిందంటూ మాజీ మంత్రి హరీష్ రావు చేసిన వ్యాఖ్యలపై సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. హరీష్ రావు ఎలాంటి ఆధారాలు లేకుండా కేవలం ఆరోపణలు మాత్రమే చేస్తున్నారని ఆయన కౌంటర్ ఇచ్చారు. ఎన్నికల్లో ఓడిపోయిన వెంటనే టీజీబీకేఎస్ నేతలు తమ స్వార్థం కోసం వేరే యూనియన్‌లోకి వలస వెళ్లిపోయారని కూనంనేని ఎద్దేవా చేశారు. కానీ, తమ యూనియన్ నాయకులు మాత్రం ఎప్పుడూ కార్మికుల శ్రేయస్సు కోసం ప్రాణాలిచ్చి మరీ పని చేస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. సింగరేణిలో ఏకంగా 40 లక్షల టన్నుల బొగ్గు మాయం అయ్యిందని బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ఆరోపణలతో తమకు ఎలాంటి సంబంధం లేకపోయినా, అనవసరంగా తమను విమర్శిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు సింగరేణి సంస్థపై గతంలో బీఆర్ఎస్ పార్టీనే తప్పుడు లెక్కలు చూపించిందని కూనంనేని సాంబశివరావు ఆరోపించారు.

# పాస్ పోర్టు పౌరసత్వానికి అంతిమ రుజువు కాదు:కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్,జూన్

పాస్ పోర్టు, పౌరసత్వ నిర్ధారణ అంశాలపై హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ చేసిన వ్యాఖ్యలను కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. పాస్ పోర్టుల విషయంలో ప్రజలను ఆయన ఉద్దేశపూర్వకంగా తప్పుదోవ పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధిగా, న్యాయశాస్త్రం అభ్యసించిన వ్యక్తిగా ఉండి కూడా పాస్ పోర్టుకు, పౌరసత్వానికి మధ్య ఉన్న చట్టపరమైన వ్యత్యాసం తెలియకపోవడం విచారకరమని విమర్శించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక అధికారిక ప్రకటన విడుదల చేశారు. విదేశాంగ మంత్రిత్వ శాఖ ఇచ్చిన వివరణను కొందరు పనిగట్టుకుని తప్పుగా అర్థం చేసుకుంటున్నారని కిషన్ రెడ్డి మండిపడ్డారు. భారత పాస్ పోర్టుకు విలువ లేదని ఎక్కడా చెప్పలేదని, కేవలం అది మాత్రమే పౌరసత్వానికి ఏకైక రుజువు కాదని స్పష్టం చేసిందని ఆయన వివరించారు. భారత పౌరసత్వం అనేది రాజ్యాంగం, 1955 పౌరసత్వ చట్టం ప్రకారం నిర్ధారణ అవుతుందని, కేవలం ఒకే ఒక పత్రంతో అది తేలిపోదని స్పష్టం చేశారు. 1967 పాస్ పోర్టుల చట్టం ప్రకారం పాస్ పోర్టు అనేది ప్రధానంగా ఒక ప్రయాణ పత్రం మాత్రమేనని ఆయన గుర్తుచేశారు. కాంగ్రెస్ హయాం నాటి నిబంధనలకు మేం బాధ్యులమా?పాస్ పోర్టు చట్టంలోని సెక్షన్ 20 ప్రకారం, ప్రత్యేక పరిస్థితుల్లో భారత పౌరుడు కాని వ్యక్తికి కూడా పాస్ పోర్టు లేదా ప్రయాణ పత్రం జారీ చేసే అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఉంటుందని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. అందువల్ల ప్రతి సందర్భంలోనూ దానిని పౌరసత్వానికి సంపూర్ణ రుజువుగా పరిగణించడం న్యాయసమ్మతం కాదన్నారు. ఇది ఏదో కొత్తగా తెచ్చిన నిబంధన కాదని, ఆరు దశాబ్దాల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రూపొందిన చట్టంలోనే ఈ అంశాలు ఉన్నాయని స్పష్టం చేశారు. అప్పటి చట్టానికి ఇప్పుడు మోదీ ప్రభుత్వాన్ని బాధ్యులను చేయడం అజ్ఞానమో, లేక ఉద్దేశపూర్వక రాజకీయ ప్రచారమో ఒవైసీనే సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. చట్టాలు తెలుసుకుని మాట్లాడాలి పుట్టుక, వంశపారంపర్యం, రిజిస్ట్రేషన్ లేదా సహజీకరణ ద్వారా మాత్రమే దేశ పౌరసత్వం లభిస్తుందని కిషన్ రెడ్డి వివరించారు. 2013లో బాంబే హైకోర్టు ఇచ్చిన తీర్పుతో పాటు, పలు ఇతర హైకోర్టులు కూడా పాస్ పోర్టు ఒక్కటే పౌరసత్వానికి తుది రుజువు కాదని స్పష్టం చేశాయని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉన్న ప్రజాప్రతినిధులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రజలను తప్పుదోవ పట్టించే ముందు పౌరసత్వ చట్టం, పాస్ పోర్టుల చట్టాలను పూర్తిగా అధ్యయనం చేసి మాట్లాడాలని ఆయన చురకలు అంటించారు.



# కొత్త హంగులతో భోగాపురం విమానాశ్రయం

### జూలై 5న ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధం!

### 8నుంచి విమానాల రాకపోకలు ప్రారంభం!!

### ప్రారంభించనున్న ప్రధాని నరేంద్ర మోదీ

భోగాపురం,

ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల కల, నవ్యాంధ్రప్రదేశ్ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ అయిన భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధమైంది. జూలై 5న భారత ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా ఈ గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాన్ని అత్యంత వైభవంగా ప్రారంభించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను ముమ్మరం చేసింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా తీసుకుని, రికార్డు సమయంలో పనులను పూర్తి చేయించారు. ఈ మేరకు ప్రధానమంత్రి కార్యాలయం నుంచి తుది అధికారిక షెడ్యూల్ ఆమోదం కోసం రాష్ట్ర అధికార యంత్రాంగం ప్రస్తుతం వేచి చూస్తోంది. ప్రస్తుతం విశాఖపట్నంలో ఉన్న విమానాశ్రయం ఐఎన్ఎస్ డేగా నేవీ రక్షణ పరిధిలో ఉండటం వల్ల అంతర్జాతీయ సర్వీసులకు, రాత్రి వేళల్లో విమానాల రాకపోకలకు అనేక సాంకేతిక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా జీఎమ్ఆర్ సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ప్రమాణాలతో భోగాపురం ఎయిర్‌పోర్ట్‌ను నిర్మించారు. అత్యాధునిక రన్‌వే, అంతర్జాతీయ కార్గో టెర్మినల్, ఏకకాలంలో పదుల సంఖ్యలో విమానాలు పార్క్ చేసే ఏప్రాన్ సౌకర్యాలతో ఈ గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ రూపుదిద్దుకుంది. ఇది అందుబాటులోకి వస్తే ప్రపంచ దేశాల నుండి నేరుగా విశాఖకు విమాన సర్వీసులు ప్రారంభం కానున్నాయి. భోగాపురం విమానాశ్రయం కేవలం ప్రయాణికుల రాకపోకలకే పరిమితం కాకుండా, ఉత్తరాంధ్ర ఆర్థిక వృద్ధికి ఒక ప్రధాన చోదక శక్తిగా మారబోతోంది. విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో ఉన్న ఫార్మా హబ్‌లు, ఐటీ కారిడార్లు, అక్వా రంగానికి ఈ అంతర్జాతీయ ఎయిర్‌పోర్ట్ కార్గో సేవలు విప్లవాత్మక మార్పులు తీసుకురానున్నాయి. ఇక్కడి ఉత్పత్తులను నేరుగా విదేశాలకు ఎగుమతి చేసేందుకు వీలవుతుంది. దీనివల్ల వందలాది గ్లోబల్ కంపెనీలు ఉత్తరాంధ్ర వైపు మొగ్గు చూపే అవకాశం ఉందని, తద్వారా వేలాది మంది స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆర్థిక విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. విశాఖపట్నం నుంచి భోగాపురం ఎయిర్‌పోర్ట్ వరకు ప్రయాణ సమయాన్ని తగ్గించేందుకు వీలుగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన సిక్స్ లేన్ బీచ్ కారిడార్ రోడ్డు పనులను కూడా వేగవంతం చేసింది. ఈ కనెక్టివిటీ వల్ల భోగాపురం పరిసర ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ రంగానికి రెక్కలు వచ్చాయి. అలాగే రుషికొండ, భీమిలి, తొట్లకొండ తీరప్రాంతాలు గ్లోబల్ టూరిజం స్పాట్స్‌గా మారబోతున్నాయి. అంతర్జాతీయ పర్యాటకులు నేరుగా ఇక్కడికి చేరుకునే వీలుండటంతో హోటల్, హాస్పిటాలిటీ రంగాలు ఊపందుకోనున్నాయి. గతంలోనే ఈ ప్రాజెక్టుకు బీజం వేసిన చంద్రబాబు నాయుడు, మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భోగాపురం పనులపై ప్రత్యేకంగా సమీక్షలు నిర్వహించారు. నిధుల కొరత లేకుండా చూస్తూ, నిర్మాణ సంస్థ జీఎమ్ఆర్‌పై ఒత్తిడి తెచ్చి పనులను పరుగులు పెట్టించారు. పౌర విమానయాన శాఖ నుంచి అవసరమైన అన్ని రకాల అనుమతులు, ట్రయల్ రన్స్‌ను ఇప్పటికే విజయవంతంగా పూర్తి చేశారు.

# మొహర్రం పర్వదినం సందర్భంగా షర్బత్ వితరణ కార్యక్రమంలో పాల్గొన్న వంగ రాజేశ్వర్ రెడ్డి

**సిద్దిపేట నియోజకవర్గం ప్రజలంతా సుఖశాంతులతో, పరస్పర ప్రేమాభిమానాలతో జీవించాలని కోరుకుంటున్నాను**

**"షర్బత్ వితరణ సేవ మాత్రమే కాదు... ప్రేమ, ఐక్యత, మానవత్వాన్ని పంచే గొప్ప సంప్రదాయం."**



అక్షర కలం సిద్దిపేట జూన్ 26:

సిద్దిపేట పట్టణంలోని ముస్తాబాద్ చౌరస్తా వద్ద మొహర్రం పర్వదినాన్ని పురస్కరించుకుని ఎన్‌జీఓస్ కాలనీకి చెందిన అజ్జు హజార్ మరియు వారి మిత్రుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన షర్బత్ వితరణ కార్యక్రమంలో వంగ రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వంగ రాజేశ్వర్ రెడ్డిస్వయంగా షర్బత్ పంపిణీ చేస్తూ ప్రజలకు మొహర్రం పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. మొహరం త్యాగం, ఐక్యత, మానవత్వానికి ప్రతీక అని పేర్కొంటూ, సమాజంలో సోదరభావం, పరస్పర గౌరవం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. అనంతరం మాట్లాడుతూ, సిద్దిపేట నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుడిని ప్రార్థించారు. అలాగే ముస్లిం సోదర సోదరీమణులందరికీ మొహరం పర్వదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, శాంతి, సామరస్యం, ఐక్యతతో సమాజం ముందుకు సాగాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మత పెద్దలు, యువకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రెండేళ్లుగా మత్స్యకారులను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం

**నాడు మత్స్యకారులను కెసిఆర్ ఆదుకుంటే నేడు రేవంత్ రెడ్డి మా బ్రతుకులను ఆగం చేస్తున్నాడు**

**రెండు సంవత్సరాలుగా ఉచిత చేప పిల్లలు ఇవ్వలేదు మూడో సంవత్సరం కూడా ఎగనామం పెట్టాలని రేవంత్ రెడ్డి చూస్తుండు**

**ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ హెచ్చరించిన ముదిరాజ్ నాయకులు**

పేట జూన్ 26:

తెలంగాణలో మత్స్యకారులను రేవంత్ రెడ్డి నమ్మించి మోసం చేసి నిట్ట నిలువునా ముంచిందని ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ మాజీ



వైస్ ఎంపీపీ కీసరి పాపయ్యలు మండిపడ్డారు. శుక్రవారం రోజు ప్రెస్ నోట్ విడుదల చేసి మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా మత్స్యకారులకు ఉచితంగా చేప పిల్లలు ఇవ్వకుండా మచ్చకర కుటుంబాలను మోసం చేసి నిండా ముంచిందని అన్నారు. గత బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా హరీష్ రావు నీటిపారుదల శాఖ మంత్రిగా చెరువుకుంటలను ప్రక్షాళన చేసి మిషన్ కాకతీయ ద్వారా పూడిక తీసి లోతు చేసి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి వాటి ద్వారా చెరువుకుంటలను నింపడమే కాకుండా అటు సాగునీరు ఇచ్చి రైతులను ఇటు ఉచితంగా చేప పిల్లలను చెరువుకుంట్లలో పోసి మత్స్యకారులు ఆర్థికంగా బలపడడానికి కృషి చేస్తే నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఉచితంగా చేప పిల్లలను ఇవ్వకుండా గత రెండు సంవత్సరాలుగా ఆర్థికంగా ఎదగకుండా చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. మత్స్యశాఖ కార్పొరేషన్ డబ్బులు కేటాయించకుండా మత్స్యకారులకు ఇవ్వాల్సినటువంటి సబ్సిడీ వాహనాలను ఇవ్వకుండా ఎగనామం పెట్టి నిండా ముంచిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంవత్సరానికి ఇవ్వాల్సిన ఉచిత చేప పిల్లలను జూలై మాసంలోనే పంపిణీ చేయాలని అన్ని చెరువు కుంటలలో చెక్ జాములలో చేప పిల్లలు పోయాలని అదేవిధంగా సబ్సిడీ వాహనాలను అందించాలని లేకుంటే అసెంబ్లీ ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఇట్టి కార్యక్రమంలో జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, కీసరి పాపయ్య, రెడ్డి యాదగిరి ముదిరాజ్, రావుల రాజు, రేగుల దేవయ్య, యాట రాజేష్, బుస్స మహేష్, పండగ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలు సమృద్ధిగా కురవాలని కప్పతల్లి ఆట ఆడిన చిన్నారులు

అక్షర కలం సిద్దిపేట జూన్ 26:



సిద్దిపేట నియోజకవర్గం లోని నంగునూరు మండలం మగ్దుంపూర్ గ్రామంలో వరుణ దేవుని ప్రసన్నం చేసుకుంటూ వర్షాలు కురవాలని చిన్నారులు కప్పతల్లి ఆట ఆడారు. ఒక రోకలికి కప్పను కట్టి పిల్లలు దాని భుజాన మోసుకుంటూ ఇంటింటికి తిరిగి జలాభిషేకం చేశారు. కప్పతల్లి కప్పతల్లి కడుపునిండా నీళ్లు పోయి లీటో లీటో లీటన్ నీళ్లు పోయి అనే పాటతో వరుణ దేవుని వేడుకున్నారు. భారీ వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని గ్రామదేవతలను వేడుకున్నారు. అనంతరం నల్ల పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకుని జలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు వాసర బాలయ్య, జాప అంజయ్య కొలుపులస్వామి పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# గంభీరావుపేట అడవుల్లో అల్లనేరేడు విత్తన బంతులు వెదజల్లిన ప్రకృతి బ్లెస్సి



అక్షరకలం రాజన్న సిరిసిల్ల

చిన్న చేతుల పెద్ద సంకల్పం ప్రకృతి బ్లెస్సీ పచ్చని ప్రయాణం వయసు చిన్నదైనా పర్యావరణం పై చూపిన ప్రేమ హిమాలయమంతా, విత్తన బంతులతో అడవులను పెంచేందుకు బ్లెస్సి వేసిన అడుగులు చిరస్మరణీయం, అడవుల్లో వేసే ప్రతి విత్తు భావితరాలకు భవిష్యత్తు, తన తండ్రి ప్రకృతి ప్రకాష్ బాటలో తాను నడుస్తూ ప్రకృతితో పచ్చనిబంధం తో పయనిస్తుంది, తెలంగాణ రాష్ట్రం రాజన్న సిరిసిల్ల జిల్లా సుద్దాల గ్రామానికి చెందిన పర్యావరణ ప్రేమికురాలు ప్రకృతి బ్లెస్సి (12 )సం, రాజన్న సిరిసిల్ల జిల్లా బద్దెనపల్లి గురుకులంలో ఈ సంవత్సరం ఏడవ తరగతి చదువుతున్నది,చిన్నతనం ఉండే ప్రకృతిని రక్షించేందుకు చిన్ని చేతులతో మూడు సంవత్సరాల వయసు నుండే లక్షల విత్తనాలను సేకరించి విత్తన బంతులను చేసి అడవికి అందించింది, విత్తన బంతులు తయారుచేసి 9 సంవత్సరాలుగా అడవుల్లో చల్లడం ద్వారా కేంద్ర రాష్ట్ర అవార్డులను సైతం అందుకుంటుంది, తన తండ్రి పర్యావరణ ప్రేమికుడు ప్రకృతి ప్రకాష్ మరియు పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామాయణం ఆదర్శంగా తీసుకొని, ప్రకృతి పచ్చదనం అడవులు సంరక్షణ కోసం అడుగులు వేసింది. వనజీవి సినిమాలోసు సైతం ప్రకృతి బ్లెస్సి కి అవకాశం లభించింది. మన జీవి సినిమాకు లభించిన గద్దర్ అవార్డును సైతం సినిమా డైరెక్టర్ వేముగంటి అవార్డును ప్రేమతో ప్రకృతి బ్లెస్సి చేతికి గవర్నర్ కార్యాలయంలో అందించారు. చిన్నారి బ్లెస్సి భావి తరతరాలకు పచ్చని ప్రకృతిని అందించారని,గంభీరావుపేట పెద్దమ్మ అడవులలో అల్లనేరేడు , సీతాఫల్, చింత, పులిచింత, నేరేడు విత్తనాలను మరియు విత్తన బంతులను వెదజలింది, ఈ సంవత్సరం అల్లనేరేడు చెట్ల క్రింద రాలిన విత్తనాలను మరియు తన తండ్రి కొనుగోలు చేసిన అల్లనేరేడు విత్తనాలను దాదాపు పదివేల విత్తనాలు మరియు విత్తన బంతులను అడవులలో వెతుజల్లింది, గత సంవత్సరం రాజన్న సిరిసిల్ల జిల్లా లోని , మానాల, శివగలపల్లి, లింగంపేట రుద్రంగి, జగిత్యాల జిల్లా కొండగట్టు అడవులలో సైతం విత్తనాలను వెదజల్లింది, బ్లెస్సి చిన్ననాటి నుండి పర్యావరణాన్ని ప్రకృతిని కాపాడాలని లక్ష్యంతో, విత్తనాలను సేకరించి విత్తన బంతులుగా చేస్తుంది, తన తండ్రి పర్యావరణ ప్రేమికుడు ప్రకృతి ప్రకాష్ సహకారంతో, తాను తయారు చేసిన సీడ్ బాల్స్ లను డ్రోన్ సహాయంతో తెలంగాణ ,కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోనీ అడవులలో వేయించింది, ప్రకృతిలోని అడవులు మన ప్రాణమని అడవి జీవులను అడవులను కాపాడాలని వేడుకుంటుంది, ఈ భూమిపై మనుషులు లేకుంటే చెట్లు జీవిస్తాయి కానీ చెట్లు లేకుంటే మనుషుల జీవించలేరని ప్రతి ప్రాణికి పచ్చని ప్రకృతి ఎంతో ముఖ్యమని ప్రకృతి మనకు ప్రాణమని, అడవులను కాపాడాలని కోరింది, కొండలు కోణలు గుట్టలు ప్రకృతి మనకు ఇచ్చిన వరం కాబట్టి తుఫాను వరదలను తట్టుకునేందుకు ప్రకృతి ఏర్పాటు చేసిన గుట్టలను కాపాడాలని ప్రకృతిని రక్షించాలని కోరింది.. అడవులు గుట్టలు కనుమరుగవడంతోని కరువులు మన కళ్ళారా చూస్తున్నామనీ, ప్రకృతిని మోడు చేయవద్దని వేడుకొంది.. భావి తరతరాల జీవకోటి కి పచ్చని ప్రకృతిని అందించే బాధ్యత మనదని చిన్నారి ప్రకృతి బ్లెస్సి వివరించింది, బ్లెస్సి తో పాటు తన తండ్రి ప్రకృతి ప్రకాష్ ఆవునూరు హరిణి, సుజాత , అనసూయ, జాన్సన్, పాల్గొన్నారు,

# మరికల్: కొత్త పట్టాదారులైన రైతులకు రైతు భరోసా పథకం దరఖాస్తుల ఆహ్వానం;

(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, జూన్,26)



మరికల్, 26 జూన్ 2026: మండల వ్యవసాయ అధికారి మొయిజుర్ రహ్మాన్ ప్రకటించిన ప్రకారం, 15-06-2026 నాటికి కొత్తగా పట్టాదారు పాస్‌బుక్ పొందిన రైతులు ఇప్పుడు ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చు. అర్హులు తమ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారి (ఎ ఈ ఒ) కార్యాలయంలో 05-07-2026 వరకు దరఖాస్తు సమర్పించాలని అధికారులు సూచించారు. దరఖాస్తులతో పాటు పాస్‌బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంకు పాస్‌బుక్ ప్రారంభ పేజి జిరాక్స్ మరియు పూర్తి చేసిన రైతు భరోసా దరఖాస్తు ఫారం తప్పనిసరిగా జతచేయవలెను. రైతులకి పథకం ద్వారా వచ్చే ప్రయోజనాలను ఎక్కువగా అవసరం ఉన్న రైతులు పొందేలా వేళగా దరఖాస్తుల స్వీకరణ జరగాలని అధికారి కోరారు. మండల వ్యవసాయ శాఖ తెలిపిన దిశానిర్దేశం ప్రకారం, అర్హులు చివరి తేదీకి వేచి ఉండకుండా అవసరమైన పత్రాలను సిద్ధం చేసి వెంటనే అధికారిక కార్యాలయంలో దరఖాస్తు సమర్పించుకోవాలి. వివరాలకు స్థానిక ఎ ఈ ఓ కార్యాలయం సంప్రదించవచ్చు.

# మరికల్ పరిధిలో జూన్ 28--30 వరకు భారీ పోలియో కార్యక్రమం;

(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, జూన్,26)



ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మరికల్ --- జాతీయ టీకాకరణ దినోత్సవం సందర్భంగా జూన్ 28, 29 మరియు 30 తేదీలలో పోలియో వ్యాప్తి నిరోధక కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిస్తామని వైద్య అధికారి డా. రాఘవేంద్ర రెడ్డి తెలిపారు. ఆదివారం, 28-06-2026 న పి హెచ్ సి మరికల్ పరిధిలో ఏర్పాటు చేసే 25 పోలియో బూత్‌లలో శూన్య నుంచి ఐదు ఏళ్లవరకైన పిల్లలకు ఉచిత పోలియో చుక్కలు వేయబడతాయి. తల్లిదండ్రులను తమ పిల్లలను సమీప బూత్‌కి తప్పనిసరిగా తీసుకురావాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. 29-06-2026 మరియు 30-06-2026 తేదీల్లో ఆరోగ్యసిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఆంగన్‌వాడీ సిబ్బంది మరియు స్వచ్ఛంద సహాయకులు ఇంటింటికీ వెళ్ళి బూత్‌కి రానివారైన ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందజేస్తారు.

# ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో భద్రత ఏర్పాట్లను పరిశీలించిన అడిషనల్ డీసీపీ

అక్షర కలం/ ఖమ్మం బ్యూరో :



చింతకాని మండలం జగన్నాథపురంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో అడిషనల్ డీసీపీ రామానుజం భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. సీఎం పర్యటించే మార్గాలు, సభా ప్రాంగణం, హెలిప్యాడ్, వాహన పార్కింగ్ ప్రాంతాలు, ప్రజల రాకపోకలకు అనువైన మార్గాలు, భద్రతా ఏర్పాట్లకు సంబంధించిన ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతా ఏర్పాట్లు, వీఐపీ కాన్వాయ్ ప్రయాణించే రూట్లలో ఎటువంటి ట్రాఫిక్ అంతరాయాలు కలగకుండా చర్యల గురించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. రైతు మేళాకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# పీర్ల పండగ వైభవంగా ప్రారంభం -- భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు

పీర్ల పండగ సందర్భంగా గద్వాల పట్టణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, దేశంలో శాంతి, సౌభాగ్యం, ప్రజల ఆయురారోగ్యాల కోసం ప్రార్థనలు చేశారు. అనంతరం పీర్లను సంప్రదాయబద్ధంగా అలంకరించి గ్రామ వీధుల గుండా ఊరేగింపుగా తీసుకెళ్లారు. ఈ వేడుకల్లో హిందూ, ముస్లిం మతాలకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మత సామరస్యాన్ని చాటిచెప్పారు. యువకులు డప్పులు, సాంప్రదాయ వాయిద్యాల నడుమ ఉత్సాహంగా పాల్గొనగా, మహిళలు, చిన్నారులు కూడా భక్తిశ్రద్ధలతో దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు తగిన భద్రతా ఏర్పాట్లు చేశారు. పీర్ల పండగ మత సామరస్యానికి, సోదరభావానికి ప్రతీకగా నిలుస్తూ, ప్రతి సంవత్సరం ప్రజల భాగస్వామ్యంతో మరింత వైభవంగా కొనసాగుతుందని గ్రామ పెద్దలు తెలిపారు.



# ఎర్రబోడులో "తగరం వీరయ్య" కుటుంబానికి కాంగ్రెస్- సిపిఎం నాయకుల చేయూత..

అక్షర కలం/ కారేపల్లి:

కారేపల్లి : మండల పరిధిలోని ఎర్రబోడు గ్రామానికి చెందిన తగరం వీరయ్య కుటుంబానికి





కాంగ్రెస్, సీపీఎం గ్రామ కమిటీలు ఆర్థిక సాయం అందించి భరోసా గా నిలిచారు. నిరుపేద కుటుంబమైన తగరం వీరయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన నేపథ్యంలో దశదిన కర్మలు కోసమై కాంగ్రెస్ గ్రామ కమిటీ నుంచి రూ. 5వేలు, సీపీఎం గ్రామ కమిటీ నుంచి రూ. 4,700లు ఆర్థిక సాయం చేసి అండగా నిలిచారు. ఈ మేరకు ఆర్థిక సాయం చేసిన కాంగ్రెస్, సీపీఎం గ్రామ కమిటీ కి కుటుంబీకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన కాంగ్రెస్, సీపీఎం కమిటీలు ఎర్రబోడు గ్రామ ప్రజలు నిరుపేదలకు అండగా నిలుస్తూ ముమ్ముందు ఇలాంటి రెక్కాడితే డొక్కాడని నిరుపేద ప్రజలకు అండగా నిలవాలని ప్రశంశించారు. ఆర్థిక సాయం చేసిన వారిలో కాంగ్రెస్ గ్రామ కమిటీ నాయకులు ఈసాల నాగేశ్వరావు, కురసం సత్యనారాయణ, కడియాల సుధాకర్, గాదే ఉపేందర్, భూక్యా వెంకన్న, రమేష్, సీపీఎం గ్రామ కమిటీ నాయకులు వజ్జ రామారావు, కుర్సం శ్రీను, పండగ కొండయ్య, దమ్మాలపాటి ప్రభాకర్, కాటేపల్లి నవీన్,భోజడ్ల గోవింద రావు, పవన్, వెంకన్న,తదితరులు వున్నారు.

Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955